శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ కీ జై! సద్గురు శ్రీసాయినాథుని శరద్బాబూజీ కీ జై!



నన్ను ఆనంద స్వరూపునిగా ధ్యానించు.

\- శ్రీసాయిబాబా




పిలవకయే పలకరించి, అడగకయే అలరించి, తలవకయే తరింపచేయుటకు అరుదెంచిన
ఆ మానవోత్తముని ఎన్నెన్నిసార్లు పొగిడినను తనివితీరదాయే. ఎంతలా స్తుతించినను తృప్తి కలుగదాయే.

# గురుకృప

జన్మదిన సంచిక



## బాబానే సర్వస్వం

భక్తుడు : గురువుగారూ! ఋణానుబంధం అంటే ఏంటి? కొంతమందికి ఎన్ని గొప్ప అనుభవాలు వచ్చినా, వాళ్ళు అది లక్ అంటారు. బాబా గ్రేస్ అంత బాగా కనబడుతున్నా కూడా లక్ అంటారు. కో-ఇన్సిడెన్స్ అంటారు ఎందుకని?

గురువుగారు : అండర్ స్టాండింగ్ లేకపోవడం వల్లనో, ఏదైనా అడిగేటపుడు వాళ్ళు ఒక్కరినే అడగరు కనుక, అనుభవం వచ్చిన తర్వాత కూడా ఎవరు ఇచ్చారో తెలియదు. అదీ వచ్చిన ప్రాబ్లెమ్. ఎప్పుడైనా హెల్త్ బాగా లేకపోతే శని సింగనాపూర్ పోతారు, నవగ్రహశాంతి చేయిస్తారు. నాగపరీక్ష చేయిస్తారు, జ్యోతిషశాంతి చేయిస్తారు, వాస్తు సరిచేసుకుంటారు, సాయిబాబాను కొలుస్తారు, అయ్యప్పస్వామి దగ్గరకు పోతారు, వేంకటేశ్వరస్వామి దగ్గరకు పోతారు, బాగయింది, ఎవరు బాగు చేసినట్టు? కాబట్టి పోయేకొద్దీ పోయేకొద్దీ ఎవరో ఒక్కరే బాగు చేసి ఉంటారు అని వాళ్ళ మనసుకే తెలుస్తుంది. ఇన్ని చోట్లకు పోతున్నాము. కానీ ఒక దగ్గరకు పోయేటప్పటికే పని అవుతుంది. ఓహో! శిరిడీకి పోతే మాకు బాగైంది అనుకుంటారు. రెండోసారి ఇంకొంచెం ఎక్కువ శిరిడీ మీద దృష్టి పెడతారు, మిగతావి కొంచెం తగ్గిస్తారు. ఆ తర్వాత నెమ్మదిగా శిరిడీ ఒక్కటే అని నమ్ముతారు. పని అవుతుంది, ఓహో! మొదటి నుండి కాపాడుతుండేది బాబా అని తర్వాత అర్థం చేసుకుంటారు. అప్పుడు మిగతా వాటన్నింటినీ వదులుకుంటారు... లేకపోతే ఎవరు ఏది చెబితే అది చేసుకుంటారు.

మొదట మనకు కన్విక్షన్ లేక చేస్తాము. రెండవసారి మనకు లేదు కన్విక్షన్ అని చెప్పకోవడానికి సిగ్గుపడి, ఆ పెద్దవాళ్ళు చెప్పారు, నా భార్య చెప్పింది, వాళ్ళ చాదస్తం, చేస్తే ఏం పోయింది. వాళ్ళను ఎందుకు హర్ట్ చేయాలి? వాళ్లను ఒక్కసారి కూడా బాబా దగ్గరకు తీసుకొచ్చే దమ్ము మనకు లేదు. కానీ మనం మాత్రం వాళ్ళు చెప్పినట్టు వింటూ ఉండాలి. నిన్ను హర్ట్ చేయడం ఎందుకు అని వాళ్ళు అనుకోవడం లేదే! కాబట్టి నిజంగా చెప్పాలంటే హర్ట్ చెయ్యడం కాదు, ఏం కాదు. మనకే లోపల అదంత స్ట్రాంగ్‌గా లేదు.



కాబట్టి అది చెయ్యాలి, ఇది చెయ్యాలి అని వాళ్ళు అంటే.. ఏముంది? చేస్తే పోతుందిగా, ఏదో వాళ్ళ చాదస్తం, ఏదోనండీ నా భార్య వ్రతం చెయ్యమంది. చేస్తే ఏమైపోయిందట ఇప్పుడు? అయినా ఆ రూపంలో కూడా బాబానే కదా ఉండేది అనేసి వెళ్తూ ఉంటాం. అట్లా మనల్ని మనం వంచన చేసుకుంటూ గడిపేస్తాం. మనకంటూ ఒక స్ట్రాంగ్ కన్విక్షన్. నేను నమ్మిన సత్యం ఇది. నేను నమ్మిన భగవంతుడాయన. వెయ్యిమంది వచ్చినా సరే సగర్వంగా చెప్పకుంటాను. కాలర్ ఎత్తుకొని చెప్పకుంటాను. సాయిబాబా నా దైవం. నా గురువు, నాకు ఆయనే సర్వస్వం. నాకా అనుభవమొచ్చింది. నీకు కూడా కావాలంటే రా!

నీ మేలు కోరి చెబుతున్నా, నీ శ్రేయోభిలాషిగా చెబుతున్నా, అని చెప్పగలుగుతున్నామా మనం? ఆయన మన తల్లి, తండ్రి లాంటివారు. మన తల్లీతండ్రిని మన తల్లి, తండ్రి అని చెప్పకోలేని పరిస్థితిలో ఉన్నాం. ఒక మంచి సినిమా చూసి సినిమా బాగుంటే పదిమందిని ఆ సినిమాకి తీసుకుపోతున్నాం. మనకు బాబా వల్ల అంత మేలు జరిగితే ఆ మేలు పదిమందికీ జరగాలనేటువంటి ఆ ఫీలింగ్ కూడా లేకుండా పోతుంది. నేను పొందిన మేలు పది మందీ ఎందుకు పొందకూడదు అని మనకు అనిపిస్తుందా? చెప్తే వాళ్ళు నవ్వుతారు, ఇట్లాగే ఒకప్పుడు మనమూ నవ్వినవాళ్ళమే, 'నవ్వుతావా, నేనూ నీకంటే బాగా నవ్వాను, నీకూ తెలుస్తుందిలే' అని అనగలగాలి.

'వెర్రివాడా, నీకేం తెలుసురా, తెలుస్తుందిలే', అని మనం ఒక అజ్ఞానిని చూసినట్టు చూడగలగాలి. అంతే తప్పితే, వాళ్ళ ముందు అజ్ఞానిలాగా మనం డిఫెన్స్‌లో ఉండకూడదు. మనమేదో తప్ప చేస్తున్నట్టు, వాళ్ళేదో రైట్ అయినట్టు, మనమేదో చాదస్తంగా ఉన్నట్లు, వాళ్ళు మనకు క్లాసు పీకుతారేమోనని మనకు భయం ఏమిటి? కాలర్ ఎత్తుకొని చెప్పగలిగి ఉండాలి. ఎలుగెత్తి చాటాలి. కొండెక్కి చెప్పాలి. 'నేను సాయిభక్తుడిని. నాకు సాయియే సర్వస్వం, సాయి తప్ప నాకు వేరే దైవం లేదు, నేను అన్యదైవాన్ని కొలవను'. ఎందుకంటే వాళ్ళు తక్కువ అని కాదు, నాకు అవసరం లేదు, ఆ అవగాహన వచ్చిందాకా ఇవన్నీ తప్పవు. తప్పలేదు. కానీ మనం ఎవరికీ ఇతరులను కొలవద్దు అని చెప్పకూడదు. కానీ, మనం చెప్పదలచుకున్నది మాత్రం చెప్పాలి. ఈ చెప్పడం అనేది ప్రచారం కాదు, ప్రాపగాండ కాదు. చెప్పడంలో మనలో ఉండేటువంటి ప్రేమ, మనలో ఉండే కన్విక్షన్, మనకుండే క్వాలిటీ మనకు క్లియర్‌గా ఉండాలి.

– శ్రీబాబూజీ



సరైన జ్ఞానం కలుగలేదు. ఆ మబ్బులన్నీ వీడి గురుదేవులపట్ల మాకు సరైన గురి కుదిరే సమయానికి సాయి అన్నయ్య తెనాలికి పూర్తిగా బదిలీ అయ్యి వచ్చేశారు. మేము బాబాను చూసే విధానం, మేము చదువుకున్న చదువులూ, ఆ సంఘర్షణా స్రవంతుల నుండి బయటపడి ఒక స్థిరమైన దృక్పథం వైపుకు పయనం సాగే సంధిలో, సాయి అన్నయ్యతో పరిచయం గురుదేవుల కృపాశీస్సులతో మా అందరికీ ఏర్పడింది. మేమందరం అడిగే శేషప్రశ్నలకు విసుగు విరామం లేకుండా సమయాన్నీ పట్టించుకోకుండా ఎంతో ఓపిగ్గా మమ్మల్ని అందరినీ ఆదరించారు. మా ప్రశ్నలన్నింటికీ వారి సమాధానాలన్నీ పాతచింతకాయ తొక్కులా కాకుండా ఎంతో వినూత్నంగా ఉత్సాహంగా ఉండేవి. అవి మాలో ఆలోచనాశక్తిని గూడా ఎంతగానో పెంచేవి. **ఒక ప్రశ్న/సమాధానం ఇప్పటికీ మాకు గుర్తు. "మీరే అంటున్నారు. బాబా అంత గొప్పవారని, అంత గొప్పవారు బాబా ఉండగా మరలా గురువుగారిని ఎందుకు ఆశ్రయించాలి అని" అడిగాము. అప్పుడు ఆయన "మీరంతా శిరిడీ వెళ్ళతారు, మీరు బాబా కోసమే కదా వెళ్ళింది, బాబా చుట్టూ తిరగకుండా బాబా గురుస్థానం చుట్టూ ఎందుకు తిరుగుతున్నారు? అక్కడ గురుస్థాన్‌కి ఎందుకు ప్రదక్షిణలు చేస్తారు?"** అని అడిగి ప్రశ్నిస్తూ... ప్రత్యక్షంగా గురువు ఉండటం మనకు ఎంత అవసరమో, ఆ గురువు అభీష్టంగా మనం చేసే ఆచరణ ఎంత ముఖ్యమో మాకు విశదపరిచారు. అలాగే గురుదేవులు చూపిన సాయిపథం, బాబాను బాబాగా చూపడంలో గురువుగారి విశిష్టశైలి మాకు అన్వయం చేసి చెప్పారు. అలాగే గురువుగారికి ఎలా ఉంటే ఇష్టం, ఆధ్యాత్మికతలో మనం ఎంత నిజాయితీగా ఉండాలో ఎంత విలువలతో ఉండాలో మాకు సవివరంగా చెప్పారు. ఆ చిన్న వయస్సులో ఎటువంటి సంకుచితాలు చిరాకులూ లేని మనస్సులో గురుదేవుల పట్ల వారు చెప్పిన మాటలు మా మనస్సుల్లో బలమైన ముద్రలు వేసాయి. సాయి అన్నయ్య మాపై చూపిన ప్రేమ ఆదరణ కేవలం వ్యక్తిగతంగానే కాక, సాయి వరప్రసాదంగా, సాయి కృపాశీస్సులుగా మాకు తర్వాతి రోజుల్లో అనుభవం అయ్యింది. ఇక్కడ మరొక్క విశేషం ఏమంటే! నాలాగే ఎంతో మందికి సాయి అన్నయ్య గురుదేవుల ప్రేమని పంచారు. పేద ధనిక అనే బేధం లేకుండా ప్రేమగా పిలిచిన ఏ ఇంటికైనా వెళ్లి సత్సంగం చేసి, అందరికి గురుదేవుల ప్రేమని పంచారు. వారి గురుసేవ మరువలేనిది! ఇలా గురుదేవులపట్ల ప్రేమలో వారి జీవితం నుండి వారి ఆదర్శం నుండి ఎన్నో పాఠాలు ఉన్నాయి. వాటిని స్మరిస్తూ, ఆచరిస్తూ మరింతగా జీవితంలో వాటిని ఉపయోగ పెట్టుకొనే క్రమంలో వారికి మనస్ఫూర్తిగా నమస్సుమాంజలి అర్పిస్తూ....

**- మందిరం పిల్లలు, తెనాలి**

ఈ సత్సంగాలు మొదలైనవి నీదైన నీ జీవితాన్ని నేర్పుతో ఆనందమయం చేసుకోవాలో నీవు నేర్చుకునేలా నీకు నేర్పడానికే ఉన్నాయి. - శ్రీబాబూజీ



సంపుటి : 23
సంచిక : 1

జనవరి 1
2020



గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

- శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో



4 సద్గురు ప్రేమికునికి కృతజ్ఞతా కుసుమం - గురుకృప
6 పథగామి - గురుకృప
10 బాబా మీద రీసెర్చ్ - శ్రీబాబూజీ సత్సంగం నుండి...
11 ప్రేమే ప్రధానం - శ్రీబాబూజీ
15 ఆ చేయి ఎంత హాయి - డా॥ జి. సాయి వరప్రసాదరావు,
21 గురుకృపాలహరి - గురుకృప
27 మరువలేని ప్రేమలు - నిలిచిపోయే విలువలు - మందిరం పిల్లలు, తెనాలి

నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో - గురుబంధువులు

GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



# సద్గురు ప్రేమికునికి కృతజ్ఞతా కుసుమం



"వెనుక ఎన్నో జన్మలలో మీతో ఉన్నాను. ఇక రాబోయే జన్మలన్నింటిలోనూ మీతో ఉండగలను. మనం మళ్ళీ మళ్ళీ కలుసుకుంటాము. నాకు అప్పజెప్పబడిన ప్రతి పైసాకు నేను అల్లాకు లెక్కచెప్పుకోవాలి" అన్నారు శ్రీసాయిబాబా. భగవంతుడు అవనికి వేంచేసే ప్రతీసారి కొందరు తమ ఔచిత్యమైన పాత్రల ద్వారా తనతో అవనికి వస్తారు. అలాంటి కోవకు చెందిన ఒక మరచిపోలేని పాత్ర డా॥సాయివరప్రసాదరావుగారు. పూజ్య గురుదేవులతో వారి ప్రేమ ప్రయాణం ఎందరో గురుబంధువులకు ఒక మధురానుభూతి. భారతంలో 'శాంతి'పర్వంలో పి.హెచ్.డి. చేసి వృత్తిరీత్యా రీడర్‌గా ఎందరో ఆచార్యులచే మన్ననలు పొందిన వారు – ప్రవృత్తిలో పూజ్య గురుదేవుల చెంతకు ఎన్నో పిచ్చుకలు చేరడానికి 'దారమై', గురుచరణాలను చేరి 'అశాంతి'ని పోగొట్టుకోవడానికి బాబా ఎంచుకున్న 'మిష'గా నిలిచారు.

"ఆత్మీయులైన సాయివరప్రసాదరావు గారికి" అంటూ సంబోధిస్తూ " సాయివంటి దైవంబు... లేడోయి, లేడోయి..." అని మనం చదువుకునే ఉత్కృష్ట సాయిభక్తి పదాలు పూజ్య గురుదేవులు–శ్రీసాయిగారికి రాసిన ఉత్తరంలోనివే. "ఆ చేయి ఎంత హాయి" అని కుసుమకోమలానుగ్రహమైన సద్గురు స్పర్శను మనకందించినా, 'గురుచరణదాసుడు' అంటూ కలం పేరుతో జన సామాన్యంలో కనపడే కుళ్ళును కడిగినా అది ఆ సాయిప్రేమికునికే చెల్లింది. **'గురుకృప'కు వారు ఎంతో ఆప్తులు–సద్గురు పూర్ణానుగ్రహ ప్రాప్తులు.** వయసు మీద పడుతూ పెద్ద వారవుతున్నా సరే గురువు గారి వద్ద మాత్రం ఎప్పుడూ చంటిపిల్లాడే ఆయన. ఒక్కమాటలో గురువుగారి గౌరవానికి భంగం కలిగినా ఆ పండితోత్తముని పదాల్లో ఎదుటివాడు తుత్తునియత్తలు అయ్యాడన్న మాటే. గురువుగారు ఒకనాడు సాయిగారిని మందిలిస్తూ "నిన్ను కాదు కదా







జీవితాలను గురుభక్తి పథంలో ఒక మెట్టు పైకి ఎక్కిస్తాయి.

అటువంటి కోవకి చెందిన వ్యక్తి మన గురుబంధువు శ్రీసాయివరప్రసాదరావు గారు. గురుదేవులతో ఎంతో ప్రేమానురాగాలతో తన జీవితాన్ని అల్లుకున్నవారు– "సాయి అన్నయ్య"గా ఎందరో గురుబంధువులకు సుపరిచితం. తెనాలి వాస్తవ్యులైన వారు నవంబరు 26, 2019న వారి స్వగృహమునందు తుదిశ్వాస విడిచారు. వారితో మాకున్న అనుబంధాన్ని, వారినుంచి మేము నేర్చుకున్న పాఠాలను అందరితో పంచుకొనే క్రమంలో ఈ అక్షరరూపాన్ని చేసుకుంటున్నాయి. సాయి అన్నయ్య పౌరోహిత్య పండిత కుటుంబానికి చెందిన వ్యక్తి, సదాచార సంపన్న కుటుంబంలో పెరిగిన వ్యక్తి. నిష్ఠాగరిష్ఠులైన ఎందరో వ్యక్తులు వారి బంధువర్గంలో, మిత్రవర్గంలో ఎంతోమంది ఉన్నారు. ఆ అన్నిటిలో ఒక్క పాండిత్యాన్ని మాత్రమే ఉంచుకొని మిగతా ఆచారకాండను వారి గురుపాదాల వద్ద విడిచిపెట్టేసిన వ్యక్తి ఆయన. అన్నీ శాస్త్రప్రకారం తెలిసినా గూడా వాటన్నింటిని గురుదేవుల పరంగా బాబాపరంగా సమన్వయం చేసుకోవడంలో ఆయన జీవితపర్యంతమూ కృతకృత్యులయ్యారు. వారు వారి గురువు నుంచి నేర్చుకున్న అంశాలను ఆచరించడంలో, ఆ ఆచరణ ద్వారా వచ్చే అనుగ్రహాన్నీ అనుభవాలను సాటివారితో పంచుకోవడంలో ఎప్పుడూ జాగరూకులై ఉండేవారు. నిర్మోహమాటంగా ఉండే మాటతీరు, నిక్కచ్చిగా ఉండే వ్యవహారశైలి, సాయినాథునిపట్ల అచంచలమైన విశ్వాసం, గురుదేవుల మాటపట్ల రాజీలేని ఆచరణ, నిబద్ధత, సున్నిత మనస్తత్వం, ఆరునెలల పసికందు నుండి డెబ్బై ఏళ్ళ వయస్సు వారితో వాళ్లకు తగ్గట్టు వాళ్ళతో స్నేహం చేసే స్నేహశైలి, స్థిర, ధృడచిత్తం, పట్టుదల, ఎదుటివారి నుండి ఏదీ ఆశించకుండా లాభాపేక్ష లేకుండా తన శక్తికొలదీ సహాయం చేసే వ్యక్తిత్వం, ఇలా ఎన్నో గుణాలు వారి జీవనశైలిలో సహజంగా వ్యక్తమయ్యాయి. ఈ సుగుణాలన్నింటికీ వారిచ్చే వినమ్రమైన సమాధానం, వారి గురువు వారిని సంస్కరించిన తీరుగా ఆనందపడతారు తప్ప, ఎంత వెదకినా మరొక కోణమే కనిపించదు వారిలో.

మా చిన్నతనంలో మా ఇంటి దగ్గర్లోనే ఉన్న శ్రీసాయిబాబా గుడికి ఆరతులు పాడుకోవడానికి వెళు తుండేవాళ్ళం. అక్కడే గుళ్లో అర్చకులుగా ఉన్న శ్రీసత్యనారాయణగారు (తాతయ్యగారు) మమ్ములను చిన్నపిల్లలుగా ఎంతో ప్రేమగా చూసేవారు. ఆపై చాలా సంవత్సరాల తర్వాత తాతయ్యగారి అబ్బాయిగా సాయి అన్నయ్య మాకు పరిచయం అయ్యారు. ఎందుకంటే సాయి అన్నయ్య అప్పట్లో వెంకటగిరిలో ఉండేవారట. అందుకే వారితో పరిచయం కొన్ని సంవత్సరాల తర్వాతగానీ మాకు సాధ్యపడలేదు. అప్పటికి మాకున్న వయస్సు పరిణతి దృష్ట్యా మాకు ఏర్పడ్డ భావాలను బట్టి బాబాను కొలుచుకునేవాళ్ళం. అప్పుడే మేము గురువుగారిని చిత్రపటంగా చూసాము, చూసామేగానీ మాకు వారిపట్ల సరైన అవగాహన,



సంఘటనలో వివరించిన నిజమైన స్నేహితులు, గురుబంధువులు అన్న భావన ముద్రించుకోక మానదు.

ఏ వ్యక్తితో అయినా ఆత్మీయతా, బంధం వాళ్ళు భౌతికంగా శరీరంతో ఉన్నంత వరకే ఉంటుంది. ఆపై ఆ వ్యక్తి శరీరం దాటి వెళ్ళిపోయాక, వాళ్ళతో మనం గడిపిన సమయం, వాళ్ళతో మనం పెనవేసుకున్న బంధం, వాళ్ళతోటి మనకున్న అనుభూతులే, ఆ వ్యక్తుల తాలూకు జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. శ్రీఅన్నాసాహెబు దాభోళ్కరు సాయిసచ్చరిత్రలో చావడి ఉత్సవ వైభవం గురించి, అందులోని బాబా ప్రసన్న రూపం గురించి ఆయా మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఇలా ప్రస్తావిస్తారు... "ఆ దృశ్యము, ఆ కాలము గడిచిపోయినవి. ప్రస్తుతముగాని, యికముందుగాని ఈ దృశ్యమును గనలేము. ఐనను ఆ దృశ్యమును జ్ఞప్తికి దెచ్చుకొని భావన చేసినచో మనస్సుకు శాంతి తృప్తి కలుగును" ఐతే ఆయా వ్యక్తులతో ఉన్న సంబంధబాంధవ్యాల నేపథ్యంలో, మధురజ్ఞాపకాలను రాశులుగా పోసుకొని వాటి ఆనంద ముగ్ధతలో, మునిగి తేలే క్రమంలో ఇక్కడ మరొక కోణం, మరొక అంశంకూడా తొంగిచూస్తూ ఉంటుంది. **ఆ కోణమే మనం పరిశీలనాత్మకంగా, సునిశితంగా ఆయా వ్యక్తులవద్ద నేర్చుకున్న పాఠాలు.** ఏవ్యక్తయినా శరీరాన్ని విడిచి మన కనుల ముందునుండి అదృశ్యమైతే ఆవ్యక్తి తాలూకు బలమైన జ్ఞాపకాలు ఎంత వేదనను, ఎంత దుఃఖాన్ని ఇస్తాయో, అలాగే ఆవ్యక్తి నుండి మనం నేర్చుకున్న పాఠాలుగూడా మనకు ఎంతో విజ్ఞతనూ, విచక్షణను అందించి మన జీవితంలో భాగమై, సరైన అడుగులు లక్ష్యంవైపు వేయడానికి ఉపకరిస్తాయి. అందుకే తరలి వెళ్లిపోయిన ఆ వ్యక్తులతో ఉండే భావావేశాలను, బలమైన బంధాన్ని కేవలం మధురజ్ఞాపకాల మధింపుకు మాత్రమే ఉపయోగపెట్టుకుంటామా? లేక వారు మనకు శారీరకంగా దూరమైనా వారినుంచి మనం నేర్చుకున్న అంశాలను మన జీవితాల్లో భాగం చేసుకొని వారిని వాటి నేపథ్యంలో సజీవంగా ఉంచుకుంటామా? అనే అంశంపైనే మన (ముందుతరం) అడుగులు తదనుగుణంగా పడతాయి. కుటుంబస్థాయిలో పుత్రుడైనవాడు, తన తండ్రి సంప్రదాయాలకూ, ఆచార వ్యవహారాలకు వారసుడై అందుకు తగినట్లు జీవించాలని శాస్త్ర సంబద్ధంగా పండిత పురోహితులు చేయించే క్రతువులు కేవలం తంతులుగా మాత్రమే మిగిలిపోకుండా, సమాజస్థాయిలో నిజమైన ఆచరణను ముందుకు తీసుకువెళ్ళడానికి, సరైన పాఠాలను ముందు తరాలకు అందించి ఉపయోగపడటానికి పైన ఉదహరించిన, నేర్చిన పాఠాలే గీటురాయి. అందులోనూ ఆ వ్యక్తులు గురుబంధువులుగా, ఆ గురుసన్నిధికి చేర్చిన నిమిత్తమాత్రులుగా ఉన్నప్పుడు, వారినుంచి మనం నేర్చుకున్న అంశాలు, విలువలు, గురువుపట్ల భక్తి ప్రేమలూ మరింతగా ముందు తరాలకు మార్గదర్శకాలుగా ప్రాముఖ్యతను సంతరించుకొని మన





సాయి!, నన్ను కదా అన్నది. నీకెందుకంత కోపం-నాకు మిత్రుడైనా, శత్రువైనా ఒకటే" అని చెప్పటం జరిగింది. సహజంగానే రచనా, సాహిత్య పిపాస కలిగిన వారు కావడంతో తన ప్రేమ మందిరంలో గురువుగారికి కట్టుకున్న గుడికి, కొలువైన సద్గురుమూర్తికి - బయట ఒక ఉత్సవంలా ఎన్నో ఉత్సవ వాహనాలపై గురుదేవులను, బాబాను తెనాలి పురవీధులలో ఊరేగింపుగా జరిపేవారు. అదంతా ఎలా జరిగిందో మళ్ళీ వెళ్ళి గురువుగారికి చెపితే వారు వేసే 'ఛలోక్తు'లలో సన్నిహిత గురుబంధువులు పొట్టచెక్కలయ్యేట్లు నవ్వుకోవాల్సిందే! గురువుతో ఉండే మాతృబంధం ఎవరికి వారి వ్యక్తిగతమే. తమ్ముడు, అన్నయ్య, చెల్లి.... ఇలా ఒకరు తల్లిని అల్లుకుపోతుంటే ఒకరు కొంతదూరంగా ఉండడం ప్రకృతి సహజమే. తల్లికి మాత్రం అందరూ సమానమే. గురుదేవులతో వారు మెలిగే తీరును చూసిన వారికి, గురువుగారి గురించి తను చెప్పే మాటల్లో తియ్యదనం ఆస్వాదించిన వారికి తెలుసు ఆ సద్గురు ప్రేమికుని హృదయం. పూజ్యగురుదేవులు దేహత్యాగం చేసిన సమయంలో **"అనంతజ్ఞాన శిఖరం సమాధిరూపంలో"**కి వెళ్ళిపోతోందని వారు పడ్డ బాధ ఇప్పటికీ గుర్తే. పోలయ్యస్వామివారు అనే అవధూత రెండుసార్లు సాయిగారింటికి రావడం - ఆరోగ్యం సహకరించక, తాను వెళ్ళలేక ఇబ్బంది పడుతుంటే, - స్వామివారే వచ్చి వారి మాతృప్రేమను వర్షించడం, 'వెంకటగిరి'లో వారికి గురువుగారితో ఏర్పడ్డ అనుబంధం, 'వెంకటపాలెం'లో పోలయ్యస్వామివారితో వారి బంధం తరచుగా గుర్తుచేసుకునేవారు సాయిగారు.

నవంబర్ 24వ తారీఖున వారిలో జరిగిన ఇష్టాగోష్ఠిలో అమ్మగారి పట్ల వారికున్న అపారగౌరవాన్ని, శృతి పాప చిన్నతనాన్ని గుర్తు చేసుకున్నారు. "సాధకుడెప్పుడూ పిరికివాడుగా ఉండకూడదని" గురువుగారు చెప్పేవారని, "పారాయణకు అర్థాలు మారిపోతాయని" హెచ్చరిస్తూ గురువుగారు చేసిన సూచన, గురువుగారు చెప్పే రీతిలో పారాయణను, భజనను చేసుకోవటాన్ని ఎంతో ఆవశ్యకమని చెప్పారు. 'గురుకృప' ఆరాధనోత్సవ సంచికను ఎంతో ప్రేమతో పరికించడం గురుబంధువులకు ఇంకా గుర్తే! ఈ మధ్యకాలంలో వారి ఆరోగ్యం బాగలేకపోవడం- తక్కువ కాలంలోనే తాను సద్గురు చరణాలు చేరతానని వారికి తెలియడం కూడా వారి ప్రేమ, భక్తులను కొంచెం కూడా సడలించలేకపోయాయి. "చనిపోయాడురా ఆయన... గొప్పవాడు రా" అంటూ అగ్నిబాబా (గుంటూరు) అని సంబోధించినా, సాయిగారి పార్థివదేహాన్ని తీసుకువెళ్ళే సమయంలో గురువుగారు తెల్లటికారులో సాయిబాబా మందిరం రామలింగేశ్వరపేట వద్దకు వచ్చినట్లు ఒక గురుబంధువుకు కలవచ్చినా అది కేవలం గురువుగారికి -సాయిగారి పట్ల ఉన్న ప్రేమకు చిహ్నమే.... ***నవంబర్ 26వ తేదీన గురుచరణాలలో ఐక్యమయిన సాయిగారు గురుకృపకు ఎంతో ఆత్మీయులు, చిరస్మరణీయులు. - గురుకృప***



## పథగామి

### నిర్మల భక్తి శ్రద్ధలే గురు చరణాలకు పూజా పుష్పాలు

"నా భక్తుని ఇంట అన్న వస్త్రాలకు లోటు ఉండదు, నా భక్తుడిని పతనం కానివ్వను" అన్నారు శ్రీసాయి. "సాయి భక్తుడికి కష్టం ఏమిటయ్యా?" అని అన్నారు శ్రీబాబూజీ. చాలా స్పష్టమైన, సూటిగా చెప్పిన మాటలు, కాదు కాదు, శ్రీసాయి తన బిడ్డలకిచ్చిన అభయప్రదానాలు, మనందరికీ శ్రీసాయి ఉండగా లోటుకు చోటు లేదని, ఆ ఆలోచనకు తావులేదని గురుదేవులు మరోసారి తెలియచెప్పిన వైనాలు. నిజానికి మనిషికి వలసిన ప్రాథమిక అవసరాల గురించిన చింత కంటే మరో చింతకు చోటు ఉండవలసిన అవసరం లేదేమో? వాటి గురించి మీకు చింత అవసరం లేదు - అవి నా బాధ్యత అంటున్నారు శ్రీసాయి. మరి మన నిత్య జీవితంలో ఎదుర్కొనే ఇబ్బందులు, కష్టాలు ఇవన్నీ ఏమిటి? చూద్దాం.

*బాబా చెప్పిందేమిటి? మనం చేస్తున్నదేమిటి?*

ఎక్కువ ఇబ్బందులు మనం 'కొని'తెచ్చుకునేవి మాత్రమే! శ్రీసాయిలీల, బోధ రెండూ విడిగా లేవు. 'లీల'లోని బోధను గ్రహించుకుని - జీవితగమనంలో వాటిని అన్వయించుకునే ప్రయత్నం జరగడం లేదు. "ఎవరితోనూ పోల్చుకోవద్దు" అని శ్రీసాయిలీలల ద్వారా అర్థమయినా మనతో పాటే రక్తం పంచుకుపుట్టిన అన్నా, తమ్ముడు, అక్కా చెల్లి కంటే మనకేదో ఉందని, లేదని పోటీ! పోలిక! తరం మారి, వయసు పెరిగి జీవితానుభవం వచ్చాక తన బిడ్డలకు, వారి బిడ్డలకు పోలిక. ఎవరు మనల్ని మార్చగలరు చెప్పండి. శాస్త్రవాక్యాలు సరే! సజీవమైన సద్గురు వాక్యం విని మారాలి కదా! "ఎవరి బలహీనతలను గురించి మాట్లాడవద్దు" అన్నది శ్రీసాయిబోధ - వారు ఎంతో నిష్కర్షగా మలినాన్ని శుభ్రం చేయడంతో పోల్చి చెప్పిన సంఘటన మనకు సుపరిచితమే! కానీ మన బంధువర్గం మొదలు వృత్తిలో సహచరుల వరకు ఇతరుల బలహీనతలను గురించి మాటలకు చోటు ఇస్తుంటే శ్రీసాయిబాటను మనం నడిచిన వారమవుతామా? "సోమరిగా ఉండవద్దు - ఏ పనిని వాయిదా వేసుకోవద్దు" అని ఇహపరశ్రేయస్సుకై శ్రీసాయి చూపిన బాట - గమనిస్తే నిత్యం ఎదురయ్యే ఎన్నో అవాంతరాలకు మనం వాయిదా వేసే అంశాలే ఎక్కువ కారణమని అర్థమవుతుంది. "ఎవరిని నిందించవద్దు" అన్న శ్రీసాయి చూపిన బాటలో నడవాలన్న సంకల్పం మనలో ఉంటే ఎన్ని సందర్భాలలో మనం ఇంటా, బయట ఆచరించగలుగుతున్నాం? ఇలా విశ్లేషించుకుంటే, వివేకంతో మసలుకుంటే "ఆనందజీవనం" సాయిపథమన్నది మనకు అనుభూతిలోనికి రాకుండా ఉంటుందా? సద్గురు సమాశ్రయం మనలో ప్రేమ బీజాన్ని నాటింది - కానీ ఆ బీజం పెరిగి, పెద్దదై పుష్పాలను, ఫలాలను ఇవ్వాలంటే ఆ పంట చేతికంది మనమే కాదు, మన రాబోయే తరాలు కూడా ఆ ఫల 'సాయాన్ని' పొందాలంటే చిన్న, చిన్న మార్పులకు మనం 'ఒక్క' అడుగు వేయాల్సిందే! ఇవన్నీ మనకు తెలియనివి కాదు. ప్రయత్నము, సంకల్పము, దీక్ష లోపిస్తున్నాయి - అంతే!

**మహాత్ముల వాణి - తాత్వికుల ధోరణి :** అన్నమాచార్యస్వామి వారి కుమారుడు పెదతిరుమలాచార్యులు





**అవివేకిని మీ అనుగ్రహమే కదా ఆశీర్వదించగలిగింది. ధరిత్రి ఎరుగని మీ విజ్ఞాన ఖనిని, ప్రేమగనిని ప్రతీ గడపకు వెళ్ళి, ప్రతీ మనిషితో పంచుకోవాలని ఉంది. అంతులేని కోర్కెల బంధాలలో చిక్కుకు పోయి, డబ్బు మీద మనసెట్టి, జబ్బును కూడబెట్టుకుంటున్న మమ్ము మీరే కదా బంధ విముక్తులను చేయగలిగింది - శ్రీసాయితో మా అనుబంధాన్ని, మీతో ఉన్న అవ్యాజ ప్రేమబంధాన్ని గుర్తుచేసి ఆశీర్వదించగలిగింది. శ్రీసాయి అనే అనంతప్రేమ వాయువు, మీ రూపంలో ప్రాణవాయువై మమ్ము నడిపిస్తోంది. గురుదేవా! మరో జన్మను నిష్ప్రయోజనం కాకుండా దీవించండి. మీరు చూపిన స్వచ్ఛమైన సాయిబాటలో నడిచి, ఏ తంతులు తలకెక్కించుకోకుండా సాటిమనిషిలో మిమ్ములను దర్శించి, మమ్ము నడిపించే మీరు పాదుకొల్పిన విలువలలో సాటి వారు-మిమ్ము దర్శించి, శ్రేయోదాయకమైన మీరు చూపిన సాయిబాటలో వారు కూడా నడవాలని తపించి, తన్మయుమవ్వాలని దీవించండి. గురుదేవా! శరణు! శరణు! శరణు!**

**- గురుకృప**

## మరువలేని ప్రేమలు - నిలిచిపోయే విలువలు

మొట్టమొదటిసారి శ్రీసాయినాథుని దర్శించినవైనాన్ని వివరిస్తూ శ్రీఅన్నాసాహెబు దాభోళ్కరు, వారు పొందిన అవధుల్లేని ఆనందాన్ని సాయిసచ్చరిత్రలో ఇలా గ్రంథస్థం చేశారు... "నేను పోయి బాబా పాదములకు సాష్టాంగ నమస్కారము చేసితిని, నాలో ఆనందం పొంగిపొరలినది. నానాసాహెబ్ చాందోర్కర్ చెప్పిన దానికన్నా ఎన్నోరెట్లు అనుభవమైంది. నాకు శిరిడి పోవలసిందని ప్రోత్సహించిన వారందరికీ నేనెంతో ఋణపడినట్లుగా భావించితిని. వారిని నా నిజమైన స్నేహితులుగా భావించితిని" ఇలా గురుదర్శనాన్ని, గురుసన్నిధిలోని ఆనందాన్ని ఆస్వాదించిన భక్తులు, తర్వాతి కాలాల్లో వాళ్ళు వ్యక్తపరిచిన సంఘటనలు, అనుభవాలు ఆయా మహాత్ముల చరిత్రల్లో ఎన్నో! అలాగే సుదాముడు వంటి భక్తపరాయణులు సైతం "నీ పాద కమల సేవయు! నీ పాదార్చకులతోడి నెయ్యము!" అని శ్రీకృష్ణ భగవానుని ప్రార్థించిన వైనమూ చరిత్రలో విదితమే! మనం ఆశ్రయించింది గురుదేవులనైనప్పుడు మిగతా ప్రపంచంతో మనకేమి పని అనే సందేహాలను, పై సంఘటనల, వ్యక్తుల నేపథ్యంగా చూస్తే సమన్వయపడతాయి! అటుపై ఆ వ్యక్తుల, సంఘటనలపై గౌరవం, ప్రేమ ఉండటం ఆ గురుస్వరూపం పట్ల మనకుండే ప్రేమగానే, ఆ ప్రేమలో భాగంగానే మనకు అనుభవమౌతుంది! అందుకే శ్రీఅన్నాసాహెబు దాభోళ్కరు సాయిని దర్శించినప్పటి ఆనందస్థితి, తిరిగి ఆ అనుభవాన్ని గ్రంథస్థం చేసినప్పటి వారి మానసికస్థితి ఏ పాఠకుడికైనా, ప్రత్యేకించి ప్రత్యక్ష గురువు లభించిన పాఠకుల మస్తిష్కంలో, ఆ



దానాలనిచ్చే ప్రాంతము కనుక ప్రయాగ అయ్యింది. ఇక్కడ గంగా, యమున, సరస్వతీ నదుల సంగమ ప్రాంతం కనుక ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఋగ్వేదకాలంలోని సరస్వతీ నది ఇప్పుడు ఉనికిలో లేదు. ఈ మూడు నదీమ తల్లుల సంగమం కనుక దీనిని 'త్రివేణి సంగమ'మని పిలుస్తారు. 1922 వ సం॥ నుండి రామేశ్వరంలో పూజా సమయంలో సేకరించిన మృత్తిక (మట్టి)ను త్రివేణి సంగమంలో కలపడానికి సంకల్పించారు స్వామి. అక్కడి ఆచారం ప్రకారం చేయవలసిన దానాలు, క్రతువులనన్నీ చేసి భక్తులు తోడు రాగా వెండి పాత్రలో రామేశ్వరం నుండి తెచ్చిన మట్టిని సంగమంలో కలిపి భక్తుల శంకర నామాలతో అందరూ కలిసి పుణ్యస్నానాలాచరించారు. తర్వాతరోజు దర్గాగంజ్‌లో వ్యాసపూజ జరిగింది. దేశం నలుమూలల నుండి వచ్చిన భక్తజనులు పాల్గొని తరించారు. చంద్రగ్రహణ కారణంగా గంగానదిలో స్నానమాచరించడము, తర్వాత రోజు నుండి చాతుర్మాస్య సంకల్పం చేయడం జరిగాయి. అలా స్వామివారి చాతుర్మాస్యం అలహాబాద్‌లోనే సెప్టెంబర్ 21వ తేదీ వరకు జరిగింది. ఇక్కడ జరిగిన విద్వత్ సభలో ఉత్తరభారత దేశంలోని ఎందరో పండితులు పాల్గొనడం, ఎన్నో వేదాంత చర్చలు ఇక్కడ జరగడం, అక్కడ ఎంతో మంది పండితులు స్వామివారి చేతులమీదుగా గౌరవింపబడటం అలహాబాద్ వాసులను సంతోషంలో ముంచెత్తింది. దగ్గర్లోని వాసుకి ఆలయాన్ని, భరద్వాజ ఆశ్రమాన్ని సందర్శించారు స్వామి. కాశీ పురజనుల బృందం ఒకటి స్వామి వారిని దర్శించుకుని నవరాత్రుల సమయంలో స్వామి వారిని కాశీలో ఉండి తమ ఆశీఃఉషస్సులను ప్రసరింపచేసి దీవించమని వేడుకుంది. చాతుర్మాస్యం ముగింపు సెప్టెంబర్ 24వ తేదీన జరిగింది. ఆ వెంటనే స్వామి తమ కాశీయాత్రను కొనసాగించారు. అలహాబాద్‌లో వేలాది మంది భక్తజనులు స్వామిని దర్శించుకుని వీడ్కోలు పలికారు.

మా గురుదేవులు శ్రీబాబూజీ శ్రీచరణుల అనుగ్రహ విశేషంగా వారు చెప్పిన 'మానస పూజ'ను చేసుకుంటూ, ఈనాడు 'మానస యాత్ర'ను కూడా చేసుకునే అవకాశం లభించింది. సద్గురు స్వరూపమే సకల పుణ్యతీర్థము. అలాంటిది ఆ మహితాత్ములను మానసమున నిలుపుకొని మహాత్ముల తపోభూములు దర్శించుకోవడం సద్గురు అనుగ్రహ విశేషం కాక మరేమిటి? **గురుదేవా! 'అమ్మా' అనటమే సరిగారాని బిడ్డ పలికే పలుకులివి. మీ కృపా విశేషాన్ని 'చరిత్ర'పుటలు చూడనంత నవ్యంగా, భవ్యంగా, హృద్యంగా తెలియ చెప్పుకోవాలని మది ఉవ్విళ్ళూరుతోంది. అక్షర లాలిత్వము లేని**





ఇలా అంటారు –"ఎక్కడి మానుషజన్మం బెత్తిన ఫలమేమున్నది – నిక్కము నిన్నే నమ్మితి నీ చిత్తింబికను. మరవను ఆహారంబును, మరవను సంసార సుఖము। మరవను ఇంద్రియ భోగము మాధవ నీమాయ। మరచెద సుజ్ఞానంబును, మరచెద తత్త్వరహస్యము। మరచెద గురువును దైవము మాధవ నీమాయ।" అంటూ చివరగా "నగి నగి నను నీవేలితి నాకా యీమాయ" అంటూ మన జీవితాలలో మరిచిపోయిన ఆచరణను గుర్తుచేస్తూనే చివరకు నిన్నే నమ్మిన నాకు ఈ పరిస్థితి ఏమిటి – నన్ను అనుగ్రహించు అని వేడుకున్నాడు. ఆకలి, దప్పుల నుంచి మనోవాంఛల నుండి ఏదీ మరపుకు రాదు, కానీ గురువును, దైవాన్ని – వారందించిన సుజ్ఞానాన్ని – ఆనంద జీవన సాధనా 'రహస్యాన్ని' మరిచి మనగలగాలని ప్రయత్నిస్తున్నాం. "ధర్మానికి ఆకారం – శాస్త్రాలకు ఆధారం – అయిన శ్రీసాయి" మాత్రం వారి గురువును కేవలం చూస్తూనే ఆకలి దప్పులు మరిచి సంవత్సరాలు ఉండిపోయారు. తమ జీవిత పర్యంతం 'అనికేతుని'గానే జీవించి ఎన్నడూ ఇంద్రియ భోగానికి చోటే ఇవ్వలేదు. యతిగా, అవధూతగా, ఫకీరుగా, ఇలా ఎలా చూసినా శ్రీసాయి అంటే 'ధర్మ' స్వరూపమే! వారి జీవితమంతా వారి 'గురు స్వరూపం' చుట్టానే పరిభ్రమించి – వారి గురువు చెంతనే మానుషరూపం నుండి సమాధిరూపంలోనూ వారి గురువునే ఆశ్రయించుకుని – 'గురువే' గమ్యమని తెలియచెప్పింది. శ్రీసాయి ఆచరణే శ్రీబాబూజీ జీవితంలోని అణువణువూ ద్యోతకమయ్యింది.

నిజానికి 'గురువు' ఆశించేది – మనం ఉన్న ఆశ్రమ ధర్మాన్ననుసరించి, స్వధర్మాచరణతో లభ్యమయ్యే సుఖశాంతులను పొందుతూ, 'ఆనందంగా' జీవించడమే! పైన పేర్కొన్నట్లు 'మనుష్య జన్మ ఎత్తిన ఫలాన్ని' – పిడక లేరుకోకుండా గురువును తెలుసుకునే ప్రయత్నంలో ఆహారాన్ని, వ్యవహారాన్ని మరవకుండా జీవిస్తూ మనం గురువును, దైవాన్ని కూడా గుర్తు చేసుకుంటూ మనిషి దైవంగా ఎదిగే ప్రయత్నం చేయాలి. స్పష్టత, పరిపూర్ణత కలిగిన సాయిపథాన్ని మన జీవనవిధానం చేసుకుని గురుచరణాల పట్ల 'భక్తి', గురువు చెప్పిన మాటలను ఆచరించే క్రమంలో 'శ్రద్ధ' ఉంటే చాలనిపిస్తుంది. కేవలం సద్గురువు చెప్పిన మాటలను ప్రసాదంగా స్వీకరించి మార్చుకునే జీవితాచరణ – సద్గురు పాదాలను చేరాలన్న తపన. ఇంతే! తరమేదైనా తరింపుకు ఇదే మార్గం. ఈ అంశాన్ని స్పష్టం చేస్తూనే గురుదేవులన్నారు – "మౌలికమైన ఆధ్యాత్మిక సూత్రాలు ఎన్నటికీ మారవు" అని.

### *సద్గురు వరాల ఉపకరణాలు – సమర్పించాలి అవగాహనా పుష్పాలు:*

మీ ఆరోగ్యం బాగుండాలంటే రోజూ వ్యాయమం తప్పనిసరి అని వైద్యుడు చెపితే చాలు భయంతో 'పరుగు' పెడుతున్నాడు మనిషి. మీ జీవితం బాగుండాలంటే ఆధ్యాత్మిక వ్యాయామం ఆవశ్యకం కనుకనే సత్సంగాన్ని, సద్గ్రంథాన్ని, సాయినామాన్ని ప్రసాదించి సదా అప్రమత్తుడుగా జీవించే అవకాశం అందించారు గురుచంద్రులు. వైద్యుడు చెప్పిన మాట వింటేనే అంత ఉపయోగం ఉంటే ఆదివైద్యుడైన గురువు మాట వింటే – వారందించిన ఉపకరణాలను ఉపయోగపెట్టుకుంటే – ఊహకే 'ఉత్సాహం' కలగడం లేదు. ఇక ఆచరణకొస్తే అడుగడుగూ విజయమే కదా! జీవితం ఆనందమయం కదా! బజారుకు పోయి బాబా పాదాల



చెంత సమర్పించే దానికి తెచ్చుకున్న పూలల్లోని వాడిన పూలను పక్కన పెట్టే మనం – బాబా మార్గంలో వారికి నచ్చని ఈర్ష్య, అసూయలను, వంతులు, కీచులాటలను, కుళ్ళు, కుతంత్రాలను ప్రక్కన పెడితే మన మనసే వారికి ఆవాసమవకుండా పోతుందా! మన జీవితాలు కళ్యాణ కాంతులకు నిలయం కాకుండా పోతాయా? మందిరంలో అడుగుపెట్టే ముందు కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుంటున్నాం – మందిరంలో ఉన్న మహితమూర్తికి మన మన మనసులు శుభ్రం చేసుకున్నామని, చేసుకుంటామని చేతులు జోడించి చెప్పుకోలేకపోతున్నాం. తనువు శుభ్రం చేసుకుందాం – మనసునూ పవిత్రం చేసుకుందాం. గురువు చూపిన ఉపకరణాలను ఉపయోగ పెట్టుకుందాం. గురుచంద్రులు హర్షిస్తారు – శ్రీసాయి అనుగ్రహిస్తారు. చివరగా ఒక్కమాట – శ్రీసాయిభక్తసులభుడు – శ్రీసాయి చూపిన బాట "ఆకలిగొన్న బిడ్డకు అమ్మ అన్నం పెట్టడమంత" సులభమైన పని. గురువు ఆ భక్తసులభుని మన మనసులలో సుప్రతిష్టం చేయ తరలివచ్చిన పరమ దయాళువు. వారి పరమప్రేమ ఎంత చెప్పుకున్నా అది తక్కువే! శ్రీసాయి చెప్పిన మాటలను పాటించడం మనకు శ్రేయస్సు! శ్రీసాయి చూపిన బాటలో తప్పటడుగులు వేయకుండా మనం నడవడమే మన గురుచంద్రులకు యశస్సు. సద్గురు చరణం – శరణం.

– **గురుకృప**

## సత్సాంగత్యము

1. ఒక అయస్కాంతము, ఒక తీగ చుట్ట, కొంత కదలిక కారణముగ విద్యుచ్ఛక్తి పుట్టుచున్నది.
2. తీగ చుట్ట, విద్యుచ్ఛక్తి కారణముగ ఇనుపముక్క అయస్కాంతముగా ప్రవర్తించుచున్నది.
3. విద్యుచ్ఛక్తి, కొన్నితీగలు కారణముగా యంత్రములు కదలింపబడుచున్నవి. బల్బులలో కాంతి వ్యక్తమగు చున్నది. రేడియో, టెలిఫోన్లలో శబ్దము, అర్థము ప్రసారమగు చున్నవి. ఇవి అన్నియు ప్రకృతిలో లీనమై యుండియే ఒకదాని నుండి యొకటి వ్యక్తమగు చున్నవి.

అట్లే ప్రాణశక్తి వలన దేహము, దేహము వలన ప్రాణ ప్రవర్తనము, రెండింటి వలన మనస్సు, ఇంద్రియ ప్రవృత్తులు, సంభాషణములు, శబ్దార్థములు, శాస్త్రములు, ధర్మములు, భగవంతుని అస్తిత్వము బయటపడుచున్నవి. పది విధములైన పరికరముల నొక యంత్రముగా నమర్చినట్లు పదిమంది కూడినచో సత్సాంగత్య మేర్పడును. యంత్రము నందువలె సరియైన సంబంధము లేర్పరచుకొన్నచో సత్సాంగత్యము వలన దైవతత్త్వ మనబడు వెలుగు వ్యక్తమై అనుభవింపబడుచున్న ఈ వెలుగు దినచర్యను వెలిగించుటయే జీవిత పరమావధి. సత్కర్మాచరణము మన దేహము లనెడి యంత్రము పరిశుద్ధముగా సక్రమముగా నిలబెట్టుకొనుటకుగాని, మరి యే ఇతర ఫలితములకును గాదు. ఫలిత మసత్యము. పరస్పర సక్రమ సంబంధములు సత్యములు.

**– ఆచార్య ఎక్కిరాల కృష్ణమాచార్యగారి 'ఉపదేశవాణి'**





జూన్ 19, 1934వ సం॥ నాగపూర్ నుండి బయలుదేరి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని వింధ్య పర్వతాల మీదుగా స్వామియాత్ర కొనసాగింది. జూన్ మాసంలో చిన్న చిన్న కొండలు, గుట్టలతో కూడిన ఈ ప్రాంతమంతా ఎంతో ఉష్ణోగ్రతతో, నీటి జాడలేక నడక బహు కష్టతరంగా మారుతుంది. ఎంతటి సాధకులకైనా ఇది కఠిన సమయమే! అయితే స్వామివారి ప్రేమలో, మాతృవాత్సల్యంలో పరవశులైన వారికి కష్టమెక్కడిది. స్వామి వారితో పాటు యాత్రలో ఎందరో పండితులు, విద్యాధికులు, స్వచ్ఛంద సేవకులు ఉన్నారు. వారందరికి "జగద్గురు చరణ సన్నిధే శక్తిక్షేత్రమని" విశ్వాసం. యాత్రాకాలంలో ఎన్నడూ, ఏ ఒక్కరూ కష్టానికి వెరిచి వెనకడుగు వేయలేదు. ఎట్టి కష్టతరమైన మార్గమైనా సరే అది. నిత్యమూ ఇరవై ఐదు మైళ్ళ నడక సాగించేవారు స్వామి పరివారంతో మధ్యప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖ ఎంతో చక్కటి బందోబస్తు ఏర్పాటు చేసింది. పరమాచార్యులకు ఎన్నో భాషలు 'మాతృ'భాషల వంటివే కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలతో స్వామి మమేకమయ్యేవారు. 'సియోని' పట్టణంలో ఒక చిన్న విడిది తర్వాత స్వామి జూలై 3వ తేదీ, 1934వ సం॥ జబల్‌పూర్ చేరారు. అక్కడి రైల్వే వర్క్‌షాప్‌లో ఎందరో మద్రాసు వాసులు పని చేస్తుండడంతో వారందరి అభ్యర్ధన మేరకు స్వామి అక్కడి రైల్వే కాలనీలో నాలుగురోజులు విడిది చేసి వేలాది మందికి దర్శనమిచ్చి అనుగ్రహించారు. భక్తజనుల కష్టసుఖాలను విని, భగవత్ సన్నిధిని ప్రసాదించి మార్గం చూపే క్రమంలో వారికి అలసట ఎక్కడుంది? అంతేవాసులు, స్వామిపై ప్రేమతో అనుగమించి వచ్చిన వారందరూ మాత్రం అలసిపోయారు. వారికి ఈ నాలుగురోజుల జబల్‌పూర్ బస మరలా ద్విగుణీకృత ఉత్సాహంతో యాత్రను సాగించేందుకు చక్కటి శక్తినిచ్చింది. జబల్‌పూర్‌లో ఉన్నప్పుడు స్వామి దగ్గరలోని నర్మదా నదిలో పుణ్యస్నానమాచరించారు. ఉత్తర, తూర్పు భారతంలో పయనిస్తూ స్వామి రేవాజిల్లా మీదుగా అలహాబాద్ చేరారు. రెవెన్యూ, పోలీసు అధికారులు మార్గమంతా కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జూలై 23వ తేదీ, 1934వ సం॥ 'ప్రయాగ'గా పిలువబడే అలహాబాద్ పట్టణంలో వేలాది మంది పురజనులు, ఆహ్వానకమిటీ పెద్దలు, అధికార, అనధికారుల లాంఛనాలతో–పూర్ణకుంభ స్వాగతంతో ఎదురేగిన వారికి, తమ పావన చరణాలను దర్శించుకునే భాగ్యాన్ని ప్రసాదించారు స్వామి. వేలాదిగా చేరిన భక్తజనులు "గురు మహారాజ్‌కు జై" అంటూ చేసిన ప్రేమైక నినాదాలు అలహాబాద్ పట్టణమంతా వినపడుతూ వచ్చాయి. అలహాబాద్ అసలు పేరు 'ప్రయాగ'. పవిత్ర



స్వాగతం పలికారు. హైదరాబాద్ నిజాం సైనిక దళాల కవాతుతో లక్ష్మణేశ్వర బాగ్‌లోని రాజారాయ్ పాలెస్‌కు చేరారు. స్వామివారి గంగా యాత్ర గురించి, కాశీ ప్రాముఖ్యతను గురించి అక్కడి పురజనులకు వామన్ నాయక్ అనే పురప్రముఖుడు వివరించారు. స్వామివారి అధ్యక్షతన సనాతన ధర్మసభ జరిగింది హైదరాబాద్ నగరంలో. స్వామివారి అధ్యక్షోపన్యాసములో స్వధర్మాచరణ మాత్రమే ధర్మమును కాపాడి, పరిప్లావితము చేయగలదని, స్పష్టంగా తెలియచెప్పారు. అంతేకాక ధర్మప్రచార వ్యాప్తికై పండిత ప్రముఖులతో ఒక కమిటిని ఏర్పాటు చేసారు. వేదాధ్యాయన, స్వాధ్యాయ, ప్రవచనములకు పెద్దపీట వేసింది సనాతన ధర్మసభ.

సుమారు నలభై రోజులు హైదరాబాద్‌ను పునీతం చేసిన తర్వాత తమ యాత్రను కొనసాగించారు స్వామి. అయితే రాబోయే యాత్రా మార్గము కొండలతో, గుట్టలతో కష్టతరమైనది కావడంతో పరివారములోని పెక్కుమందిని హైదరాబాద్‌లో విడిచి అతి తక్కువ మఠ పరివారముతో యాత్రను కొనసాగించారు. ప్రభుత్వ అధికార, అనధికారులు, భక్తజనులు, యువకులు, స్వామివారి ఆశీస్సులనర్థించి – స్వామి వారి అనుగ్రహభాషణాన్ని ఆశీర్వచనంగా పొంది – శ్రీమఠ పరివారమునకు వీడ్కోలు పలికారు. ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌లో సోన్ గ్రామంలో గోదావరీ తీరాన పవిత్ర స్నానమాచరించి పెండల్‌వాడ చేరారు. అక్కడే ఆ సంవత్సరం శంకర జయంతిని ఘనంగా జరుపుకున్నారు భక్తజనులు. వేదాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు తెలిసిన పండితులెందరో పాల్గొని నాలుగు రోజుల శంకర జయంతిని ఉత్సవంలా జరిపారు. గ్రామాలు, నగరాలు, వనాలు, అడవులు అన్నీ పునీతమయ్యాయి వారి పదస్పర్శతో! అలా సాగిన వారియాత్ర విదర్భ ప్రాంతంలోని నాగపూర్ చేరింది. మరాఠీ, తెలుగు, తమిళ భక్తులు స్వామివారికి ఎదురెగి వైభవోపేతంగా స్వాగతం పలికారు. నాగపూర్‌లోని ముఖ్య వీధులలో సాగిన ఆ ఊరేగింపు వేలాదిమంది జనుల శంకర నామాలతో నాలుగు గంటల తర్వాత విడిది చేరింది. సంస్కృత, మరాఠీ, తమిళ భాషలలో స్వాగత పత్రములను సమర్పించారు నాగపూర్ భక్తజనులు ఊరేగింపు ముగింపు సమయంలో. మరిచిపోలేని మధురానుభూతి ఏమంటే స్వామివారు తమ ఆశీస్సులను మూడు భాషలలోనూ అనర్గళంగా వర్షించడం. జాతీయ నాయకులు, కేంద్ర, రాష్ట్ర అత్యున్నత స్థాయి అధికారులెందరో స్వామివారికి స్వాగత సత్కారాలు సలిపి ఆశీస్సులు పొందారు. శ్రీనార్నేకర్, శ్రీథానేశాస్త్రి వంటి పండితులకు వారి చేతుల మీదుగా కాశ్మీరీ శాలువలిచ్చి సత్కరించారు స్వామి.





## అంతఃసూత్రం

'జన్మాష్టమి సాయంత్రం వేళ గిరీశ్ చంద్రఘోష్ గురుదేవుల దర్శనార్థమై వచ్చాడు. నేను అప్పుడు అక్కడే ఉన్నాను. అప్పుడు గిరీశ్ తాను ప్రదర్శించే నాటకం 'చైతన్యలీల' లోని ఒక పాటను పాడి వినిపించాడు. 'ఓ కేశవా! నీ కరుణామృతాన్ని నీ కోసం తపించే దురదృష్ట సేవకులమైన మా పైన కురిపించు, బృందావనపు మట్టిలో, గడ్డిలో పొర్లాడాలని మేము తపిస్తున్నామ'నే ఆర్తితో నిండిన ఆ పాటను వినగానే గురుదేవులు తన్మయత్వం పొంది గిరీశ్‌ని కౌగిలించుకొని అతని ఒడిలో కూర్చుండిపోయారు. గురుదేవుల కళ్ళవెంబడి ఆనందబాష్పాలు కురుస్తున్నాయి. కొద్దిసేపటి తరువాత గిరీశ్ తిరిగి కోల్‌కతాకి వెళ్ళిపోయాడు. అప్పటికే చాలా పొద్దుపోయి ఉన్నందున గురుదేవులు నాతో 'ఇప్పటికే ఆలస్యమైంది. ఇంత రాత్రివేళ ఇంటికి వెళ్ళవలసిన అవసరం లేదు. ఈ రాత్రికి ఇక్కడే ఉండు' అన్నారు. నేను కూడా ఆ రాత్రికి దక్షిణేశ్వర ఆలయోద్యానంలోనే ఉండటానికి నిశ్చయించుకున్నాను. తరువాత, జగన్మాతకు నివేదించబడిన ప్రసాదం నుండి లూచీలు, మిఠాయి నాకు తినేందుకు ఇచ్చారు. నా కోసం పడుకొనేందుకు పక్కను ఏర్పాటు చేసి దోమతెరను కూడా కట్టారు. పడుకోగానే నాకు గాఢనిద్ర పట్టింది. అర్ధరాత్రి నాకు మెలకువ రాగా, గురుదేవులు 'అమ్మా! అమ్మా!' అని అంటూ నా పడక చుట్టూరా తిరగడం గమనించి దిగ్భ్రాంతినొందాను. ఆ విధంగా ఆనాటి రాత్రి నాకు శ్రీరామకృష్ణుల ఆశీర్వాదం లభించింది.

ఇంకొకసారి కూడా రాత్రికి దక్షిణేశ్వరంలో గురుదేవుల వద్ద ఉండిపోయినప్పుడు నా కొరకు పక్క ఏర్పాటు చేసి ఆయన ఇలా అన్నారు. **'చూడూ! నేను మీ అందరినీ ఇంతలా ఎందుకు ప్రేమిస్తానో తెలుసా. మీరంతా నాకు చెందినవారు. జగన్మాత మిమ్మల్ని ప్రేమించమని నాతో చెప్పింది.'** ఆ మరుసటి ఉదయం తెల్లవారుఝామునే నన్ను నిద్రలేపి, జపం చేయమని గురుదేవులు ఆదేశించారు. ఆయన కూడా చప్పట్లు చరుస్తూ సంకీర్తన చేయసాగారు.

**– పరమహంస చరితం ఆచరణాత్మక సందేశం నుండి**

గురుబంధువులు తమ అనుభవాలను పంపవలసిన mail ID :
**gurukrupa@saimail.com**



## బాబా మీద రీసెర్చ్

భక్తుడు : గురూజీ, బాబా మీద రీసెర్చ్ ఎలా చేయాలి?

గురువుగారు : బాబా మీద ఇంట్రెస్ట్ ఉంటే చదువుతావు. ఇప్పుడు నీకు యండమూరి వీరేంద్రనాథ్ నవలలంటే ఇష్టమనుకో. అన్నీ చదువుతావు. నువ్వాయన మీద రీసెర్చ్ చేస్తున్నావా? అంతే. అట్లా చదవాలి. బాబా అంటే మనకిష్టం కనుక ఆయనకి సంబంధించినది ప్రతి ఒక్కటీ తెలుసుకుందాం. అంతే తప్పితే రీసెర్చ్ చెయ్యాల్సిన అవసరమేమీ లేదు. అది బయటవాళ్ళకి రీసెర్చ్‌లాగా కనిపించవచ్చుగాక. అది రీసెర్చ్‌గా చెయ్యాలనికాదు. నేను ఆయన మీద రీసెర్చ్‌లాగా ఏమీ చెయ్యలేదు. బాబాకు సంబంధించిన ప్రతి చిన్న అంశం కూడా నాకు ఇష్టం. అన్నీ తెలుసుకుందాం. నేనంటే మీకిష్టం. నేనెక్కడికి పోతున్నాను, ఏం చేస్తాను, గురువుగారు ఎన్ని కాఫీలు త్రాగుతారు. కనుక్కోవూ? (గురువుగారు నవ్వుతూ) ఇది కూడా అంతే. రోజుకొకసారే స్నానం చేస్తారా, మూడుసార్లు చేస్తారా? ఎన్ని గంటలు పడుకుంటారు? ఎన్ని గంటలకి పడుకుంటారు? అన్నీ తెలుసుకోవాలనుకుంటారు కదా, నామీద రీసెర్చ్ చేస్తున్నారా మీరు. కాదు కదా! (గురువుగారు నవ్వుతూ) లేకపోతే ఎంక్వయిరీ చేస్తున్నారా? కాదు. ఇన్వెస్టిగేట్ చేస్తున్నారా? కాదు. దానికి, దీనికి ఆ డిఫరెన్స్ ఉంది. మనం ప్రేమించినటువంటి వ్యక్తి గురించి అన్ని విషయాలు తెలుసుకోవాలి అనేటువంటి తపనకి అదొక వ్యక్తరూపం మాత్రమే.

భక్తుడు : అట్లా తెలుసుకునే విషయానికి, చేసే జాబ్‌ని మౌల్డ్ చేసుకోవడమెలా?

గురువుగారు : మనం ఆ జాబ్ చేస్తుండబట్టి మనం ఫ్రీక్వెంట్‌గా బాబా దగ్గరకి పోవడానికిగాని, ఇట్లా వచ్చి కూర్చోవడానికిగాని, అవకాశముంటుంది. అది లేకపోతే మనకిది ఉండదు కదా. కాబట్టి ఈ జాబే నీకు అవకాశాన్ని కలుగచేసింది. తరువాత నువ్వుండేటువంటి జాబ్‌లో ఏమిటనంటే నీకు తెలిసినటువంటి విషయాన్ని నీకుండేటువంటి అవగాహనని అదేవిధంగా ఉండే పదిమంది యూత్‌తో పంచుకునేదానికి నీకొక అవకాశముంది. ఒక 50 మంది స్టూడెంట్స్ ఉన్నారంటే, ఆ 50 మందికి చెప్పు. వాళ్ళలో ఒక్కడు దాన్ని పట్టుకోగలిగినా, సంతోషంగా ఉండగలిగినా, మనకి సంతోషమే కదా. ఆ రకంగా కూడా ఆ జాబ్‌ని మనం మౌల్డ్ చేసుకోవచ్చు. నువ్వు చక్కగానే నిన్ను మౌల్డ్ చేసుకుంటున్నావు. నీకుండేటువంటి జాబ్‌తో ఎలా నువ్వు కాంటాక్ట్‌లో ఉండాలి. ఇప్పుడు ఎందుకొచ్చావు నువ్విక్కడికి? శృతికేదో పాఠం చెప్పాలని వచ్చావు. నిజంగా శృతికి పాఠం చెప్పడమా





తెలియచెపుతుంది. మల్లిక అనగా మల్లెపూవు – భ్రమరము అనగా తేనెకై భ్రమించే కీటకము. ఈశ్వరుడనే మల్లెపూవు చుట్టూ సదా పరిభ్రమిస్తూ ఆ అమృతత్వాన్ని ఆస్వాదించే అమ్మ భ్రమరాంబిక. మల్లికార్జునేశ్వరుని దగ్గరలోనే మనం భ్రమరాంబికను కూడా దర్శించవచ్చు. ఈశ్వరుని అర్చించే క్షణాలలో పరమాచార్య స్వామివారు – "సంధ్యారంభ విజృంభితాం..." అంటూ స్తుతించే ఆదిశంకరుల భక్తికి–స్వామి వారి మధురగళం తోడయి భక్తి తన్మయులయే వారు బుధజనులు. 1934వ స॥ కాలంలో శ్రీశైలం చేరడం సులభమైన పని మాత్రం కాదు. మహాశివరాత్రి వంటి పర్వదినాలలో మాత్రమే భక్తజనులు తండోపతండాలుగా శ్రీశైలం చేరేవారు. అయితే కాశీయాత్రను త్వరగా పూర్తి చేయ సంకల్పించిన ఆచార్యులు కర్నూలు – కడప కాలువ మార్గంలో శ్రీశైలం చేర నిశ్చయించారు. పగిడి పాల, నాగలేటి, పెద్దచెరువు మీదుగా శుక్ల పర్వతం చేరి అక్కడి చెంచుల సహాయంతో శ్రీశైల శిఖరం చేరారు స్వామి. చెంచుల తెగ ఆనాటి కాలంలో నాగరికతకు దూరంగానే ఉండేది. వేట మరియు కాయగూరలు, తేనె, పండ్లు, కందమూలాలు వంటివి ఆహారంగా ఉండేవి. విలువిద్యలో ఆరితేరి వారి భాషకూడా వేరుగా ఉండేది. జనసామాన్యంతో సాన్నిహిత్యం ఉండేదికాదు. అయినప్పటికీ స్వామివారు రాకను తెలుసుకున్న చెంచులు వందమంది నాగలేటి వద్ద పరమాచార్య స్వామి వారిని దర్శించుకుని స్వామికి సేవ చేసుకునే భాగ్యం ప్రసాదించమని ప్రార్థించారు. స్వామివారు శ్రీశైలం చేరేవరకు మఠసామాగ్రిని, స్వామివారిని కాచుకుంటామని మాట ఇచ్చారు. అలాగే శ్రీమఠ సామాగ్రిని, అంతేవాసులను జంతువుల బారినుండి రక్షించుకుంటూ శ్రీశైల శిఖరం చేర్చారు. నిరుపేదలే అయినా వారికి డబ్బునివ్వ ప్రయత్నిస్తే సున్నితంగా తిరస్కరించారు. వారికి సాంప్రదాయ నృత్యంతో అతిథులను అలరించడం ఆనవాయితీ. మఠవాసులకు ఆ విన్నపాన్ని తెలియచేయడం – వారికి అది అంతగా ఇష్టం లేకపోయినా – పరమాచార్య స్వామి వారు ప్రేమతో అంగీకరించడం, ఆ నృత్యం చూసి వారిని ఆశీర్వదించడం జరిగిపోయాయి. ప్రసాదము, విభూతినిచ్చి వారి అనుగ్రహదృక్కులతో పునీత గావించారు ఆ చెంచులను.

తుంగభద్రా నదిని దాటి కత్వాల్ మీదుగా కొత్తకోట, చిన్న గంజాంపేట, జడ్చర్ల మీదుగా హైదరాబాద్ చేరారు స్వామి మార్చి 12వ తేదీ, 1934వ సం॥న. ముందుగానే ఏర్పడ్డ ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో పుర ప్రముఖులు, వేలాది మంది భక్తజనులు పూర్ణకుంభంతో స్వామివారికి



కోసం కదిలి వస్తున్నారు. త్యాగమనే పునాదులు, జ్ఞానమనే జీవనదులు, భగవంతుని ఉనికిని మదిమదిలో నిలపాలన్న మహోన్నత, సమున్నత ఆశయాలు అన్నీ ఒక్క స్వరూపంలో నిలిచి, నడిచిన దైవం శ్రీచంద్రశేఖరులు. శ్రీవారితో భక్తుల అనుభవాలు పరికిస్తే వారు త్రికాలజ్ఞులని, దీన, జ్ఞాన జనద్ధోరణకై అవనికి వేంచేసిన దైవమని అవగమవుతుంది. శ్రీవారు దైవస్వరూపులు కదా! మరల ఈ యాత్రలు, పుణ్యక్షేత్రాలు సందర్శించడం ఆవశ్యకమా, అందునా పాదచారిగా అంతటి శారీరక శ్రమకు సిద్ధం కావాల్సిన అసరమేముంది అన్న మీమాంస కలుగవచ్చు. మొదటిది శ్రీవారి ఆచరణాత్మక జీవన విధానం, ధర్మపాలనం, రాబోయే తరాలకు మార్గదర్శనం, రెండవది పవిత్రక్షేత్ర దర్శనం – ఎందుకంటే ఇదిగో శ్రీబాబూజీ తెలియచెప్పిన ఆధ్యాత్మిక సత్యం. **"జాగ్రత్తగా పరిశీలిస్తే, అన్ని పవిత్రక్షేత్రాలు మూలంలో మహర్షుల, మహాత్ముల తపోభూములు, వారి సమాధి స్థానాలుగానే ఉండి, కాలగతిలో వాటి మూలరూపం మరుగునపడి, (పౌరాణికుల కల్పనా సామర్థ్యం వల్ల) ఆ స్థానే వివిధ క్షేత్ర పురాణాలు, క్షేత్ర మహాత్మ్యాలు పుట్టుకొచ్చాయని అర్థమౌతుంది. హిమాలయాలు, గంగ మొదలైన సకల తీర్థక్షేత్రాల మహాత్మ్యానికి మూలం మహాత్ముల తపఃశక్తేనని శాస్త్రాలు ఉద్ఘోషిస్తున్నాయి. ఈ దృష్ట్యా చూస్తే, పైన పేర్కొన్న పరిపూర్ణ సద్గురుమూర్తులు ఎందుకు పవిత్ర క్షేత్రాలను దర్శించే వారో మరికొంచెం బోధపడుతుంది. మహాత్ములు పవిత్రక్షేత్రాలను, తీర్థాలను ఇంకా ఇంకా పవిత్రం చేయడానికి దర్శిస్తే, సాధకులు తమ సాధనలో భాగంగా మనస్సును వివిధ వికల్పాల నుండి దూరం చేసుకొని తమ గమ్యాన్ని సులభంగా త్వరితగతిన సాధించుకొనేందుకు సందర్శించాలి".** గురుదేవులు చెప్పిన కోణంలో ఆలోచిస్తే చంద్రశేఖరులు పాదం మోపిన ప్రతీ ప్రదేశం పవిత్ర క్షేత్రమయ్యింది. వారి తపోశక్తితో ఆయా క్షేత్రాలు మరింత పావనమయ్యాయి. పదండి ఆ పరమాత్ముని స్మరణతో మనమూ ఆ పవిత్రక్షేత్రాల సం'దర్శనం' చేద్దాం.

కర్నూలులో విడిది చేసిన పరమాచార్య స్వామి శ్రీశైలమల్లికార్జునుని దర్శనం చేయ అభిలషించారు. స్కాంద పురాణము, భాగవతముల ప్రశస్తి కల్గిన శ్రీశైలక్షేత్రము మన దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగములలో ఒకటిగా కొలువబడుతోంది. అంతేకాక దేవీభాగవతములో పేర్కొన్న పద్దెనిమిది శక్తి పీఠాలలో ఒకటిగా అలరారుతోంది. ఆదిశంకరులు కూడా శ్రీశైల భ్రమరాంబికా మల్లికార్జునులను దర్శించుకున్నట్లు శివానందలహరిలో స్వామిని స్తుతిస్తూ శంకరులు రచించిన శ్లోకము





నీకు ఇంపార్టెంటు? కాదు. ఏదో రకంగా నా దగ్గర ఉండాలి. నాతో కనెక్షన్‌లోకి రావాలి అని. ఉపయోగపడిందా? లేదా? నువ్వు ఆల్రెడీ ఉపయోగపెట్టుకుంటున్నావు.

**- శ్రీబాబూజీ సత్సంగం నుండి...**

## ప్రేమే ప్రధానం

**భక్తుడు :** గురువుగారూ, మనం ఏదైనా యాక్టివిటీగాని, జాబ్‌గాని చేస్తున్నపుడు కొన్ని వీక్‌నెస్‌ల వల్ల కోపం రావడం, డిస్టర్బ్ అవడం జరుగుతుంది.

**గురువుగారు :** అవి సహజంగా ఉంటాయి. నెమ్మదిగా పోగొట్టుకుంటూ పోవాలి. ఏ వీక్‌నెస్‌లూ లేకుండా, ఏ లోపాలూ లేకుండా ఉంటే మనకు బాబా ఎందుకు? మనకవన్నీ ఉన్నాయి కనుకనే బాబా కావాలి.

**భక్తుడు :** గురువుగారూ, మేము అలా ఎప్పుడైనా ఉన్నప్పుడు చాలామంది వీళ్ళు ఎప్పుడూ సత్సంగాలకు వెళ్తారు. ఇన్నేళ్ళ నుంచి బాబా అంటుంటారు, మళ్ళీ ఇట్లాగే ఉంటారు...అని అనుకుంటారు.

**గురువుగారు :** కరెక్టే కదా, వాళ్ళు అనుకోవడంలో తప్పేం లేదు. అందుకనే అవి లేకుండా చేసుకునేదానికి ప్రయత్నం చేయాలి. ఎందుకనంటే వాళ్ళడిగేటువంటివి కూడా చాలా చిన్న చిన్నవి. పెద్ద పెద్ద విషయాలడగరు. అవి కూడా మనలో పోలేదే? రెగ్యులర్‌గా సత్సంగాలకి పోతున్నాం, గొప్పగా భజనలు చేస్తున్నాం, పాటలు పాడి మన సింగింగ్ టాలెంట్స్ చూపిస్తున్నాం. అది కాదు సత్సంగమంటే! మనలో ఎంత మార్పు తెస్తుంది? మిగతా వాళ్ళ కంటే మనం ఎట్లా భిన్నంగా ఉన్నాం? అదీ సత్సంగానికి కొలబద్ద. మనమెంతవరకు ఎదిగామన్నది కొలబద్ద. మనం అలా లేకపోతే మనం చేసుకునే సత్సంగానికి చెడ్డపేరు వస్తుంది. ఏంటయ్యా వాళ్ళు సాయిపథానికి వెళ్ళి చేసేది? వాళ్ళలో ఏం మార్పొచ్చింది? ఇంకా వాళ్ళల్లో వెధవ చేష్టలన్నీ ఉన్నాయి అంటారు. మనమే ఆదర్శం కావాలి.

**భక్తుడు :** గురువుగారు, మేము సెల్ఫ్ సఫిషియెంట్‌గా ఉంటూ, ఇంకా ఎదగడానికి ఇన్వెస్ట్‌మెంట్ చేసుకోవడం కరెక్టేనా?

**గురువుగారు :** అందుకే కదయ్యా చెప్పింది ఇది అంతా. ఇవి చేసుకుంటూ ఇంకా మీరు లైఫ్‌లో ఎదగాలి. స్పిరిట్యువల్ ఎదగడమే కాదు, మెటీరియల్‌గా కూడా ఎదగాలి. ఎదుగుతూ ఇంకా పదిమందికి మనం దారి చూపించిన వాళ్ళం కావాలి. బాబా కూడా అట్లాగే ఆలోచించేవారు.



ఉపాసని బాబాతో ఏమన్నారు? "పదిమందికి నీడనిచ్చేటువంటి వృక్షాలెన్నో నువ్వు నాటవలసి ఉంది." అవి ఆధ్యాత్మిక వృక్షాలైనా కావచ్చు, ప్రాపంచిక వృక్షాలైనా కావచ్చు. అట్లా ప్రతి ఒక్కరూ ఒక నియమం, ఒక గోల్ పెట్టుకొని వర్క్ చేయండి. ఊరకనే టైమ్ వేస్ట్ చెయ్యొద్దు. లేకపోతే అలానే గడిచిపోతుంది. కొంతకాలమైన తర్వాత ఇంకేం చేస్తాంలే. వయస్సు అయిపోయింది అనుకుంటాం. అయిపోయింది.

**భక్తుడు :** ఎప్పటి నుంచో మీ సన్నిధిలో ఉంటున్నాం. మీ దగ్గరికి వస్తున్నాం. మీరు చెప్పే చిన్న చిన్నవి కూడా పాటించలేకపోతున్నామంటే... జెలసీ లాంటి చిన్నచిన్నవి కూడా...

**గురువుగారు :** ఏమీ లేదయ్యా, అది నాలో లోపమే.

**భక్తుడు :** సార్

**గురువుగారు :** అన్ని రోజుల నుండి ఉండి మీలో ఇంతవరకు మార్పు రాలేదంటే నా సామర్థ్యమే కదా? అంతే కదా? నాకు చెప్పడం చేతకావడం లేదనే అర్థం.

**భక్తుడు :** అది కాదు సార్ మేము ఎలా మారాలి అని. చిన్న చిన్న విషయాల్లో కూడాను కోపంగాని చిరాకుగాని, జెలసీగాని...

**గురువుగారు :** ఇందాకటి నుండి నేను చెప్తున్నది ఒక్కటే. దానికి వేరే ఏమీ లేవు. మీకు నిజంగా నా పట్ల ప్రేమ ఉంటే మారతారు. గురువుగారికి ఇది ఇష్టం అనంటే ఇష్టం లేని పని చేయడానికి ఏ పరిస్థితులలోనూ వీలుపడదు. చేశారంటే మీకు ఇష్టం లేదని అర్థం. అంతే కదా! దానికి ఇంకే వేదాంతం అవసరం లేదు. ఇంక వేరే సూత్రాలు అవసరం లేదు. నాపట్ల మీకు నిజంగా ప్రేమ ఉంటే నాకు ఇష్టమైన ప్రకారంగా ఉంటారు. నాకు ఇష్టమేమిటో నేను మీకు చెప్పాను. ఇంకేంటి దాంట్లో? అంతకంటే వేదాంతం, ప్రిన్సిపుల్స్ ఇంకేం కావాలి? కాబట్టి దాని గురించి ఏం దిగులు పడకండి. **మీకు సామర్థ్యం లేక కాదు. ప్రేమ లేక.** ఆ ప్రేమే కదా అనుకోండి సరిపోతుంది. ప్రేమ ఉంటే చేస్తారు.

**భక్తుడు :** ప్రేమ ఉన్నా, కొన్ని వీక్‌నెస్‌ల వల్ల కుదరడం లేదు సార్....

**గురువుగారు :** అప్పుడు బాధ ఉంటుంది. తర్వాత రెండుసార్లు ఉంటుంది. మూడోసారికి పోతుంది పోగొట్టుకుంటాం, అంతే కదా! పొరపాటు ఎన్నిసార్లు చేస్తాం, రెండుసార్లు, మూడుసార్లు చేస్తాం. రెండుసార్లు, మూడుసార్లు చేసేదాన్నే పొరపాటు అంటారు. ఎప్పుడూ చేసేదాన్ని పొరపాటు అంటారా?

మీకు గనుక సామర్థ్యముంటే, ధైర్యం ఉంటే నన్ను ఉపయోగించుకునే సమర్థత ఉంటే పూర్తిగా ఉపయోగించుకోండి. - శ్రీబాబూజీ





## గురుకృపాలహరి

మానవ జీవన అన్వేషణ 'ఆనందం' తప్ప మరేదీ కాదని, కాకూడదని పెద్దల మాట – మహాత్ములు చూపిన బాట. నిజానికి ప్రతీజీవి ప్రయత్నమూ 'ఆనందాన్ని' పొందటమే కదా! 'ఆనందం' – అందలేనిదో, అంతుపట్టనిదో, అలవికానిదో మాత్రం కాదు. కొందరికి ధనం, మరికొందరికి జ్ఞానధనం, ఇంకొందరికి సత్పుషుల సాంగత్యపు సన్నిధే ధనం – సకల పురుషార్థాలను ప్రసాదించే సద్గురు సన్నిధానం. ఎవరి పరిణితికి తగ్గట్లుగా వారి ప్రయత్నం – ఆ ప్రయత్నానికి తోడయ్యే సద్గురు అనుగ్రహమే అసలైన బలం. సద్భక్తునికి తప్పక లభిస్తుంది 'ఆనందమ'నే ఫలం. మానవ లక్ష్యం ఆనందమే అయి ఉండవచ్చునేమో! శ్రీసాయి ఇలా అన్నారు. "నన్ను ఆనందస్వరూపునిగా ధ్యానించు – అది సాధ్యపడకపోతే నా ఈ రూపాన్ని ధ్యానించు." ఈ చరాచర జగత్తులోని 'ఆనందం' మొత్తం సద్గురు స్వరూపంలో నిండి నిబిడీకృతమై విరాజమానంగా శోభిస్తోంది కనుకనే తన రూపాన్ని ధ్యానించమని చెప్పకనే చెప్పారు ఆనంద జీవన రహస్యాన్ని శ్రీసాయి. శరణన్న వారికి తన స్వస్వరూపాన్ని – ఆనంద స్వరూపాన్ని సర్వకాల సర్వావస్థలయందు ప్రసాదిస్తున్నాడు దైవం – సద్గురు స్వరూపంగా! జగద్గురుచంద్రులరూపంగా! అందుకే అన్నాడు అన్నమయ్య – "తెలియని వారికి తెరమరుగు, తెలిసిన వారికి ఇష్టంబిదియే" అని. గురువును గుర్తించలేకపోతున్నాం. ఆ ఆనంద స్వరూపుని అంతర్యంలో నిలుపుకోలేకపోతున్నాం. మనల్ని ఉద్ధరించే క్రమంలో వారివైపు నుండి మాత్రం ఎటువంటి అలసత్వమూ లేదు. నాటి జగద్గురువు కృష్ణ భగవానుని నుండి, నేటి శ్రీసాయిగా, శ్రీచంద్రశేఖరులుగా, శ్రీచరణులు శ్రీబాబూజీగా ఇలా కాలానుగుణంగా, భక్తులకు బాసటగా, మనలో ఒకరిగా జననమొంది, జగతినుండి, జయము కలిగించే జగద్గురువులుగా ప్రభవిస్తున్నారు. మనలను గమ్యం చేరుస్తున్నారు.

దేవభూమిగా భావించే హిమాలయ శిఖర సానువులు, మోక్షదాయకమైన పావన గంగాతీరం, ప్రకృతి పారవశ్యపు కాశ్మీరం.... ఇలా ఏదైనా మన మనఃస్థితిని సంతోష సంద్రంగా మార్చవచ్చు కొద్ది సమయానికి – కాలగతిని కూడా మరిపించే సమయం కావచ్చు. కానీ ఎంత సమయం మనపై దాని ప్రభావం ఉంటుంది అన్నది ప్రశ్నార్థకమే కదా! మరి గురు స్వరూప సందర్శనం ఇంకో వంక అంతులేని ఆనందాన్ని, కాలమనే కడలిలో కలిసి కరిగిపోయే ఆనందానుభవాన్ని ప్రసాదిస్తోంది. మరో విశేషమేమంటే మన ఆర్తిని బట్టి, అవసరమనే అర్హతను బట్టి 'గురువే' మన

నావారు అనుకున్నవారు, నా పద్ధతులు నచ్చినవారు నా మార్గాన్ని అనుసరిస్తాను. నా పద్ధతుల్ని పాటిస్తారు. - శ్రీబాబూజీ



ఇంటిలో పాలిచ్చే ఆవును నీవేమంటావు? ప్రస్తుతం ఇప్పటిదాకా నీవు చేసిందేమో ఆలోచించు. తిండి పెట్టిన విశ్వాసంతో "శునకం" యజమానికి అంటి పెట్టుకొని ఉంటుంది. నీలో లవలేశమైన ఆ భావన లేదాయె? నీకు వచ్చిన ఈ ప్రభుత్వోద్యోగం నీ మార్కులు, అర్హతలను బట్టి రాలేదు. నీకంటే మించిన మేధావులున్నా నీకీ ఉద్యోగం వచ్చింది. కనీసం వచ్చిననాడైనా నీ హృదయంలో బాబా సన్నిధిలో అంతకాలమున్నవాడు ఉస్సురనుచు ఉండరాదని దయదలచి నీకు ఓ మంచి మార్గాన్ని బాబా చూపారనే తలంపు రాలేదు. బాబా చేసిన లీలలు జాగ్రత్తగా పరిశీలన చేస్తే ఇది నేనే నీ కోసమే చేసానని తెలియపర్చుతారు.

ప్రశ్న : నన్ను వేంకటగిరికే ఎందుకు తీసుకొని రావాలి? మరోచోటికి పంపి ఆయన లీలలను నాకు వ్యక్తం చేయవచ్చును కదా?

జవాబు : 'బాబా' తెలియచేయదలచినప్పుడు ఎక్కడైనా తెలియచేయగలరు. నీ ఈ నాటక రంగానికి "వెంకటగిరి రంగస్థలమైతే బాగుంటుందని ఇక్కడి పాత్రలైతే బాగుంటాయని, నీ పాత్రకు రాణింపు ఇక్కడ నుండి ఆరంభం కావాలని "బాబా" తలంచారు. ఇప్పుడీ విషయాలు నీకు అర్థం కాకపోయినా ముమ్ముందు తప్పకుండా తెలుస్తుంది. నిన్నెందుకు వేంకటగిరికి పంపారో, ఎందుకు నీవు వచ్చావో, ఎవరి వలన నీవు ఏ విధంగా మారిపోయావో, మొ॥ విషయాలన్నీ తెలుస్తాయి. తెలిసేటట్టు బాబా చేస్తారు".

ప్రశ్న : నేను 1984వ సం॥ వరకు "బాబా" భక్తుడిని కాను, ఆరాధించిన వాణ్ణి కాదు. అలాంటి నన్ను ఆయన దరి చేర్చుకోవాల్సి అవసరమేముంది?

జవాబు : ప్రయత్న పూర్వకంగా బాబాకు భక్తులు ఎవరూ కాలేరు. ఆ ఋణానుబంధాన్ని నీవు గుర్తించలేవు. తన దగ్గరికి తన వారి ద్వారా రప్పించుకుంటారు.

ప్రశ్న : నేను "బాబా" వైపుకు మళ్ళడానికి మీరు కారకులవుతారా?

జ : నేనెలా చెప్పగలను? బాబా సంకల్ప"మేమైతే" అదే జరుగుతుంది.

ప్ర : నేను మీరు కారణమని అనుకుంటున్నాను?

జ : అది నీ భావన అని నేననుకుంటాను.

ప్ర : మీ ద్వారా నాకు బాబా పరిచయమైనారని నా దృఢవిశ్వాసం?

వచ్చే సంచికలో గురుదేవులు బాబాపై చెప్పిన కొన్ని విషయాలు వివరణకు వస్తాయి.

*డా॥ జి. సాయి వరప్రసాదరావు, రేపల్లె 'గురుకృప' పూర్వ సంచిక నుండి*





**భక్తుడు :** అంటే ఆ వీక్‌నెస్ బాగా స్ట్రాంగ్‌గా ఉండటం వల్ల మళ్ళీ తప్పులు చేస్తున్నాము.

**గురువుగారు :** వీక్‌నెస్ అని తెలుసుకుంటే ఉండదు. ఇది వీక్‌నెస్, గురువుగారికి ఇష్టంలేదు, ఇది మనం చేసేస్తున్నాము అని అనుకున్నప్పుడు, పొరపాటు జరిగిపోయింది ఇక నుండి చెయ్యకూడదు అనుకుంటాం. మళ్ళా రెండోసారి కూడా చేస్తాం. కొద్దిగా తగ్గుతుంది. ఫ్రీక్వెన్సీ తగ్గుతుంది. మళ్ళా మూడోసారి చేస్తాము. ఇంక కొంచెం ఫ్రీక్వెన్సీ తగ్గుతుంది. అలా పోయేకొద్దీ పోయేకొద్దీ ఫ్రీక్వెన్సీ తగ్గుతూ పోతుంటుంది, తగ్గుతూ పోవాలి. ఒక్కసారిగా అన్నీ పోవు. డ్రాప్ అయిపోవు అట్లాగే. నెమ్మదిగా డ్రాప్ అవుతాయి. కానీ డ్రాప్ అవ్వాలి. డ్రాప్ అవుతుంటూనే ఇష్టం ఉన్నట్లు, ప్రేమ ఉన్నట్లు లెక్క.

**భక్తుడు :** ఫ్రెండ్స్‌తో ఇట్లా చేసామని డిస్కస్ చేసుకోవచ్చా?

**గురువుగారు :** ఏం అవసరం లేదు. మనకు మనం తెలుసుకుంటే చాలు, తెలీకుండానే అది ఏమవుతుందనంటే నాకు ఇలా జరిగిపోయింది, పొరపాటు చేసేసాను అనంటే, అబ్బా వీళ్ళు చాలా పర్‌ఫెక్ట్. అసలు పొరపాటు చెయ్యరు. ఇది ఒక్క పొరపాటే చేశారని ఎదుటివాడు అనుకోవాలి. అది మన ఇగోని ఇంకా పెంచుతుంది. అబ్బా అబద్ధం చెప్పేశాను, అబ్బా భలే బాధగా ఉంది అన్నామనుకోండి. అంటే ఎప్పుడూ సత్యం చెప్పేవాడు ఈ ఒక్కసారి పొరపాటు జరిగిపోయింది అని ఎదుటివాడు అనుకోవాలి. ఇది మళ్ళా ఈ ట్రిక్కులకి దారితీస్తుంది.

**భక్తుడు :** గురువుగారూ, అలా గమనించుకుంటూ కొద్దిరోజులు చేస్తాం. మళ్ళా గ్యాప్ వచ్చి రొటీన్ అయిపోతూ ఉంటుంది. అలా కాకుండా ఉండాలంటే?

**గురువుగారు :** అదే పట్టుదలగా చేసుకోవాలి.

**భక్తుడు :** డిజైర్స్ చాలా స్ట్రాంగ్‌గా ఉంటాయి సార్. అప్పుడు వాటిని సప్రెస్ చేసుకోవాలా?

**గురువుగారు :** ఏమీ అవసరం లేదు. డిజైర్స్ ఉంటే బాబాను అడగండి. బాబా ఉండేది ఎందుకు, మన కోరికలు తీర్చడానికే కదా! బాబా నాకు ఈ కోరిక ఉంది అంటే తీరుస్తారు. అది బాబా వల్ల తీరితే అది మనలనేమి బంధించదు. ఇంకా మనల్ని బాబాకు దగ్గర చేరుస్తుంది. అదే బాబాపథంలో ఉండేటువంటి గొప్పతనం, ఏమిటనంటే కోరికలు చంపుకోండి, కోరికలు నాశనం చేసుకోండి అని చెప్పరు ఆయన. కోరికలను తీర్చడం ద్వారా మనం బాబాకు దగ్గరవుతాం. ఎందుకంటే కోరికలు తీర్చేది ఆయనే కనుక. కోరికలు ఉన్నాయి, నాకు ఇవంతా కూడానూ అడ్డంగా ఉన్నాయి. మనసును



నియమించాలి, కోరికలే దుఃఖానికి మూలం. ఇటువంటి మాటలు మనకు అవసరం లేదు. కోరికలు ఉన్నాయి. యస్. నాకు ఐస్‌క్రీమ్ తినాలనిపిస్తుంది బాబా! ఐస్‌క్రీమ్ అను, ఐస్‌క్రీమ్ వస్తుంది. కాబట్టి ఆ లీల మీకు వచ్చినపుడు ఇది బాబానే ఇచ్చారు అనిపిస్తుంది. ఇంకా మిమ్మల్ని బాబాకి దగ్గర చేస్తుంది. కోరిక ఉంటే అడగండి.

**భక్తుడు :** గురువుగారూ! బాబాని ఏదైనా కోరుకుంటే అది తీరుస్తారా? లేదంటే మనకు ఏది మంచిదో అది ఇస్తారా?

**గురువుగారు :** మనం తెలీకుండా ఒకటి అడుగుతుంటాం. మనకు దానివల్ల ఎటువంటి ఇబ్బంది లేకపోతే తీరుస్తారు. ఆ తీర్చడం ద్వారా ప్రక్కనవాళ్ళకి కూడా ఇబ్బంది కలగకుండా ఉండేటట్లు తీరుస్తారు. వాడి వ్యాపారం నాశనం అయిపోవాలి. నాకు కాంపిటీటర్‌గా ఉన్నాడు, వాడు నాశనం అయిపోవాలి అనుకుంటే తీర్చరు. మీకు డబ్బులు కావాలనుకుంటే అడగండి.

**భక్తుడు :** గురుదేవా! నేను సాయిపథంకి వచ్చినపుడు అందరూ సాయిపథంలో చాలా కలసిమెలసి ఉంటారు. ఎవరికి ఎలాంటి చెడ్డ భావనలు ఉండవు అని చెప్పారు నాకు. కాని నాలో ఏమి మార్పు లేనట్లుంది. నేను ఫస్ట్ నుంచి ఎలా ఉన్నానో నాకు ఊహ తెలిసినప్పటి నుండి అలాగే ఉన్నట్లు ఉన్నాను, నేను వచ్చి నాలుగైదు సంవత్సరాలు అవుతుంది. అప్పుడు బాబా మీద, మీమీద నాకు ప్రేమ లేకనే నేను అలా ఉన్నానా?

**గురువుగారు :** ఏమీ లేదు, మార్పు లేదనడం ఉత్తమాట. నీకు తెలియడం లేదు. నీలో మార్పు లేకపోతే, నువ్వు ఇక్కడ ఉండవు. అదే నీకు లెక్క. నాలుగు సంవత్సరాలపాటు ఉండి మళ్ళా ఈ రోజున ఇక్కడ కూర్చొని ఉన్నావనంటేనే నీలో మార్పు ఉందనే అర్థం. లోపాలు ఉంటే ఉంటాయి. అందరిలోనూ ఉంటాయి. ఇక్కడ ఉండేవాళ్ళలో లేవా ఏంటి? అందరిలోనూ ఉన్నాయి. అందరి ప్రాబ్లెమ్ అదే. నీ ఒక్క ప్రాబ్లెమే కాదు, ఇప్పుడు అందరూ అడుగుతుండేది అదే. అట్లా మనలో లోపాలు ఉన్నాయి. మనం సరిచేసుకోవాలి అనుకోవడమే అందరూ కలసి మెలసి ఉండటానికి... ఎందుకంటే అందరూ కూడా హాస్పటల్‌లో ప్రక్కప్రక్క బెడ్స్‌లో ఉండేవాళ్ళే. అందరూ పేషెంట్లే. లోపాలనేవి అందరిలోనూ ఉంటాయి. లోపాలు లేనివాళ్ళు ఇక్కడ ఇవ్వరూ లేరు.

**భక్తుడు :** హేమాడ్పంత్ ఒక చోట ఉత్తమ శిష్యుల లక్షణం – గురువు మనసెరిగి ప్రవర్తించడం అని అన్నారు. మీరు చెప్పినవే సరిగా చేయలేకపోతున్నాము...





తన గురురూపమైన "బాబా"కు పలుమారులు వందనములాచరించినారు.

ఇంతటి మహదావకాశము నాకు కల్గించుటకు మూలకారణంబైన బాబాకు శతవిధాల నమస్కరించుకొని తన ప్రతిబింబ రూపమే అది అన్యము కాదను భావన నాకు స్పష్టపరిచిన బాబా రూపానికి భిన్నము కాని నా గురుదేవునకు మనసారా నమస్కరించి, పాదములపై కరముంచి మీ అనుమతితో అడుగుచున్నాను. నా సంశయములను తొలగించగలరు. బాహ్యదృష్టికి ఇవి హాస్యములన్పించవచ్చు. అంతమాత్రాన వాటిని తేలిక చేయవలదని మనవి. నా ఆనందము నాది కాని ఇంకెవ్వరిది కాదు కదా? నా అనుభూతులు నావి. నా సంశయములు నావి. మన ఇర్వురకే సంబంధించినవి. అవి మీతో ముడిపడి ఉన్నవని నా భావనను విశదపరచి గురుదేవా యని సంబోధించి అడగడము ప్రారంభించాను.

ప్రశ్న : నేనెందుకు వేంకటగిరికి వచ్చాను?

జవాబు : ఇందులో నీ ప్రమేయమేమీ లేదు. నీ రాజకీయ పలుకుబడి, నీ తెలివితేటలు ఎంత మాత్రము కాదు. ఉద్యోగపు మిషతో ఇక్కడకు వచ్చావు.

ప్రశ్న : ఉదయగిరి, వినుకొండ, సూళ్ళూరుపేట, నాయుడుపేట, మాచర్ల ప్రాంతాలలో అవకాశమున్నా నేను "వేంకటగిరి"కే రావాల్సిన అవసరమేమున్నది?

జవాబు : ఎంతదూరాన ఉన్నా నా భక్తుణ్ణి పిచ్చుక కాలికి దారమేసి లాక్కొస్తాననే మాట నీవు ఇంకా వినలేదు. "బాబా" నిన్ను ఇక్కడకు పంపాలని అనుకున్నారు. అందుకనే అలా జరిగింది.

ప్రశ్న : నన్నే ఇక్కడకు ఎందుకు పంపాలి?

జవాబు : ఏకాంతగా ఆలోచించు. నీకే సమాధానం దొరుకుతుంది. ఇక్కడకు రావడానికి ముందు నీవు 30 సం॥లుగా "బాబా" సన్నిధిలో ఉన్నావు. నీవు తిన్న తిండి, కట్టిన వస్త్రము, అన్నీ ఆయన దయా విశేషంలా నీకు లభించాయి. నీ తాత, తండ్రి కూడా ఆయన సన్నిధిలో ఉన్నవాళ్ళే. 30 సం॥ల నీ జీవితంలో ఆలోచనా శక్తి పెరిగిన తరువాతైనా నీ ఈ అభివృద్ధికి కారణమెవరో, ఎవరు నిన్నింతకాలం కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారో ఒక్కరోజైనా యోచించావా?

30 సం॥ల కాలంలో ఆయన సన్నిధిలో ఉన్నావన్న పేరేగాని, జీవితకాలంలో ఏనాడైనా "బాబా" ఎవరు? తెలుసుకోవాలనే ఆలోచన నీకు తట్టిందా? నీకింతకాలంగా అన్న పానీయాదులిచ్చి పోషించిన మహోదారుని దాతృత్వం పైన లేశమైనా కృతజ్ఞతా భావం చూపావా? నీ దొడ్లో గడ్డితిని, ప్రక్కవాటి



విశేషాంశములను వర్ణించలేని కవి జన్మ వ్యర్థము. సాధకుడైన వాని యొక్క వాగ్జన్మయు నిరర్థకమే యగును. నక్షత్రాధీశుడు శంకరుని జటా కిరీటాంకారమై భాసిల్లుచున్నాడు. అటువంటి అమృత కిరణుని సౌకుమార్యము ఈ రూపమందు దృగ్గోచరమగుచున్నది. అమృతోత్పత్తికి మూలస్థానమైన పయోనిధానమే ఆ మహనీయుని గాంభీర్యము. విశ్వ విశ్వంభరాంభోజకర్ణికాయ మానంబగు మేరునగము ఆ పురుషోత్తముని ధైర్యము. విభ్రమభ్రూలతాభంగ లీలా విజిత సుమనస్సాయక విలాస రేఖాసారంబై నిర్వికారంబైన ఇంతటి అపురూపాకారంబు మానవ రూపధారి యందు సంభవమా? ఎవ్వరియందైనను మున్నెన్నడైనను సాధ్యపడినదా? అట్టి లోకోత్తరుని దర్శించిన వారెల్లరు ధన్యులే. పిలవకయే పలకరించి, అడగకయే అలరించి, తలవకయే తరింపచేయుటకు అరుదెంచిన ఆ మానవోత్తముని ఎన్నెన్నిసార్లు పొగడినను తనివితీరదాయే. ఎంతలా స్తుతించినను తృప్తి కలుగదాయె. నాకు శక్తిలేక పోయెనయ్యోనని కుయ్యాలించి చింతాక్రాంతుడనైతిని. అయినను ఈ నేత్రములు అదృష్టము చేసికొని ఫలవంతములాయెను. ఈ కరములు పుణ్యమార్జించినవి. ఈ శరీరము పులకించినది. పీనులు భాగ్యవంతములు కానున్నవి. ఆ మహనీయుని ఉదంత శ్రవణాపేక్షకై కుతూహలపడుచున్నవి.

జలధర తిరోధానంబు వాసినం ప్రకాశించు హిమధామునిలా! సంశయములను విచ్ఛిన్నము చేయు కరుణామయుని వదనము చిరునవ్వు నవ్వుతూ అభయ హస్తమును మరోమారు నానెత్తము పై నిధిలా తెలియని అనుభూతి నన్నావరించినది. నా శరీరం నా నుండి వేరైపోతున్నట్లుగా తలంపులు, తేలికై పోతున్నది తనువు. నా కూర్చము వంగిపోతున్నది. నా ఆబపై రెప్పలు వాలినవి. మాట పెగలడం లేదు. నా స్థితి ఏమిటో నాకు తెలియదు. సంపెంగ వాసనకు మత్తెక్కిన భృంగమ్ములాగా మైమరచి పోతున్నాను. మైకంలో ఉన్నాను.

ఆ మహనీయుని పంచశాఖ శిరముపై నుంచి పయనించి వెన్నంటినది. రక్షణ లభించినది, ధైర్యము కలిగినది. అప్రయత్నంగా అంఘ్రిద్వయముపై వాలిపోయి శిరము వంచాను. తృప్తి కలిగేంతవరకు నా మేనును నిమురుతున్నారు. నిమిరిన కరాలను ముద్దాడినాను. ప్రతి చేష్టకు ఓ వింత అనుభూతి సంతరించుకుంటున్నది నా మనస్సులో...

ఉద్ధరించే నిమిత్తమై సూటిగా కళ్ళలోకి చూచి ఆ విద్యావరణ దోష కారణంలా నిన్ను కలవరపర్చిన ప్రశ్నలేమిటి? నీవు తెలుసుకోవాలనుకునేది ఏమిటి? నిర్భీతుడై అడగవలసినదని ఆ సద్గురుమూర్తి





**గురువుగారు :** మనసెరిగి ప్రవర్తిస్తున్నారు కదా! గురువుగారికి అది ఇష్టం కనుక మనం అది చేయకూడదు అని అనుకుంటాము. ఇదీ మనసెరిగి ప్రవర్తించడమే! ఆయన చెప్పినది ఎరిగి ప్రవర్తించడమే కాని, అనుగుణంగా కాదు కదా! కాబట్టి నువ్వు ఉత్తమ శిష్యుడివే. అది నెమ్మదిగా వస్తుంది. వీటన్నింటికీ కారణం ప్రిన్సిపుల్స్ కాదు. ప్రేమ. You have to come to such a stage that, oh if Guruji doesn't like it, you should not be able to do it. You can't. అది నెమ్మదిగా ప్రేమ పెరిగేకొద్దీ పెరుగుతుంది. దానికే ఈప్రయత్నాలన్నీ.

– శ్రీబాబూజీ

## ఆ చేయి ఎంత హాయి

విచిత్రంగా, వింతగా, వినూత్నంగా జనించిన ప్రశ్నొకటి ఎన్నో ఏళ్ళుగా నీడలా వెన్నాడుతూ వెక్కిరిస్తున్నది. నన్ను చూచినపుడు నాలో ఆలోచన పెరిగినపుడు, ఇన్నేళ్ళ నీ జీవితానుభవంలో, జీవనమథనంలో నా ప్రశ్నావళికి సమాధానం దొరికిందా అన్న ప్రశ్న నన్ను ఎగతాళి చేస్తున్నది. నీ పరిశోధనల అలలు ఇప్పటి వరకు వేలాదిగా ఒడ్డును తాకుతూనే ఉన్నాయి. మళ్ళీ వెనక్కు మళ్ళుతున్నాయి. "ప్రశ్న" ప్రశ్నగానే మిగిలిపోయింది. నిరంతరాన్వేషణలో ఎన్నో మార్గాలు పయనించి మరలా మొదటికే చేరేసరికి బలమెక్కిన ప్రశ్న మరికొంత జవసత్వాలను పెంచుకొని నిర్భయంగా నిలదీసి అడుగుతున్నది. ఏమనంటే నీకు సమాధానం దొరికిందా? దాని ముందు తలదించుకొని నా ఓటమిని అంగీకరించాలంటే నా అహంకారం అందుకు అంగీకరింపనీయలేదు. దాన్ని గెలవాలని నానా ప్రయత్నాలు చేసి, నానా మార్గాలు వెదుక్కొని బలాన్ని నింపుకొని ఎదురెళ్ళిన ప్రతిసారీ వాలి చేతిలో ఓడిపోయిన సుగ్రీవుని అనుభవమే మిగిలింది. మకరినోట చిక్కిన గజేంద్రుని అవస్థే నాకు పట్టింది. వాలి బారి నుండి సుగ్రీవుణ్ణి కాపాడిన రాముడు నా కోసం మళ్ళీ పుట్టాలి. మకరి బారి నుండి కరిని రక్షించేందుకై అలవైకుంఠపురాన్ని వదలి తరలి వచ్చిన శ్రీమహావిష్ణువు నా కొరకుగా పుట్టాలి. వెంటాడి వేధిస్తున్న ఈ "ప్రశ్న"ను భారత సంగ్రామానంతరం అంపశయ్యపై విశ్రాంతి పొందుతున్న శాంతనవుని ధర్మరాజు అడిగిన ప్రశ్నలలో ఉందేమోనని చూచాను. "ప్రశ్న" నన్ను చూచి జాలిగా నవ్వింది. ధర్మరాజుని ప్రశ్నించిన యముడేమైనా ఇలాంటి "ప్రశ్న" అడిగున్నాడేమోనని పుటలు తిరగవేస్తుంటే 'నన్ను' వేధిస్తున్న "ప్రశ్న" కోసంగాను, నవ్వుతో నిండిన విజయగర్వంతోను నా వంక చూస్తున్నది. నన్ను గమనిస్తున్నప్పుడల్లా నాలో పట్టుదల, పరిశోధనా సరళి జవిలి పులకంగా



పడుగు పేకలా, పెనవేసుకొని రెట్టింపు ఉత్సాహంతో ప్రపంచపు పోకడలను, మనుష్యుల మనస్తత్వాలను చూస్తుంటే "నన్ను" వెన్నుతట్టి వెంటాడుతున్న "ప్రశ్న" మేరుపర్వతంగా పెరిగిపోతోంది. వామనునిలా జనించిన "ప్రశ్న" వామనావతారంలా నాలోని అనంతాన్ని ఆక్రమించింది. నా నిర్వీర్యత దానికి బలాన్నిచ్చింది. నా బలహీనతే దానికి బలాన్నిస్తుందని ఎంతో కాలానికి గమనించాను. నేను గమనిస్తున్నానని, మలుపు మార్గం వైపుకు రాబోతున్నామోనని గమనిస్తున్న "ప్రశ్న" నన్ను తనలో ఇముడ్చుకోవాలనీ తన విశ్వరూపం నా ముందు ప్రకటించి కనపడిన దానినంతా కబళిస్తూ, వాయువేగంతో ముందుకురుకుతున్నది. ఇన్నేళ్ళు నా శ్రమ, నా అన్వేషణ, నేటితో నదీ ప్రవాహ వేగంతో సంజీవి పుల్ల వంటి వాడనని భావించిన నా గర్వము, సర్వము, ఖర్వము కాబోతున్నది. ప్రవాహ వేగానికి ఎదురీదవలెనను నా పూనిక సడలిపోయి అనుగుణ్యంగా కొట్టుకొని పోబోయే పరిస్థితి ఏర్పడపోతుంది.

కాలగర్భంలో "నేను" అందరిలా అంతం కాబోయే సమయం ఆసన్నమైంది. ఇప్పటివరకు ఎందరినో తన గర్భవాసాన నింపుకొంది. ''నేను'' ఇప్పుడు అంతేనేమో, దాని పాలబడి ''నేను'' నలిగిపోవలసిందేనా? నా గమ్యమేమిటో? నా గమనమేమిటో? తెలియకుండానే తుంకణములతో అంతరించి పోవాలా? నా లక్ష్యమేమిటో గమనించకుండానే సమసిపోతున్నాననే దుఃఖము నన్నావరించి కంపితుణ్ణి చేస్తున్నది. విలవిలలాడి పోతున్నాను. **ఎటూ చెప్పలేక మూగనైపోతున్న నన్ను ఉద్ధరించే నిమిత్తంగా కరుణాంతరంగహృదయుడు, ధర్మమూర్తి, జగద్దోద్ధారకుడు, ఆనందరూపధారి, అనంత బ్రహ్మాండవ్యాప్తి దివ్యతేజోమయుడు, అవ్యాప్తుడు, ప్రకాశభాసిత, ఆదితుడు, నగుమోము, వజ్రాల వంటి పలువరుస, పరమ యోగీంద్రులు సైతం చూచినంతనే నమస్కరించే వదనం నా ముందాగింది. భయంతో వణికిపోతున్న నాపై ఆ కరుణామయుని "కరస్పర్శ" శిరముపై పడింది. పూర్వపు ఆందోళన అణగారిపోయి మరో మధురానుభూతి ప్రారంభమైంది. క్షణకాలం నా ముందు కనిపించిన బాబా రూపం క్రమక్రమంగా మరో రూపంగా మారిపోయింది.**

అంగులీమాళుణ్ణి, అనుగ్రహించడానికై అరుదెంచిన బుద్ధ భగవానుని పగిదివోలే ఉపాసనీ బాబాను రక్షించిన సద్గురు సాయినాథుని వోలే, ఆర్తుల ఆర్తిని బాపి ఉద్ధరించిన క్రీస్తులా! కబీరుకు కలిగిన వివేక వైరాగాలను ఉద్దీపింపచేసి మార్గాన్ని చూపిన నిరంజన నిపతునిలా! నామదేవుని మార్గాన్ని సుగమం చేయడానికి దర్శనమిచ్చిన విశోభాకేశవునిలా! నా ముందాగింది ఓ అపురూపమైన రూపం,





నా ముందు నిలిచిన రూపాన్ని చూచిన మరుక్షణంలో కాలాన్ని సైతం కబళించే మృత్యువులా! నన్ను కబళించబోయే "ప్రశ్న" తన రూపాన్ని కుంచించుకుంటున్నది. విశ్వాంతరాళాల్లో తనకెక్కడా చోటులేని తావుకు వెళ్ళి పోతుందాన్న రీతిగా కనుమరుగైపోయింది. ముంగీసను చూచిన పాము పగిదిలా! నాకు భయం స్థితి నుంచి అభయం అనే స్థితి కలిగింది. ఆందోళన, అలజడుల నుండి రక్షణ లభించింది. అఘాతంలోకి నెట్టివేయాలనే ప్రయత్నాలు ఆ దివ్య మంగళ తేజోమూర్తి ముందు విఫలమైనాయి. ప్రహ్లాదుని హింసించాలనే హిరణ్యకశ్యపుని ప్రయత్నాల వలె ఉంది నా వైఖరిప్పుడు.

**ప్రపంచంలోని సౌందర్యమంతా పోతపోసి మరింకెవ్వరికి ఇవ్వగూడదని తలంచి బ్రహ్మ తన సృష్టి చాతుర్యానికిదే తొలితృప్తియా అన్నట్లుంది ఆ సౌందర్యం. శతకోటి భాసురభాను తేజములేకమైన కాంతి పుంజమా ఆ వదనంలోని వెలుగు నాపై ప్రసరిస్తున్నది. వినీలాకాశం వైఖానస వీధిలో వెలుగొందు తారాధిపతి చలనరహితుడై ఆ నేత్రాలలో కాపురమున్నాడా! అన్నంత చలువవదనం నాపై వర్షించింది. కోటేరువంటి నాసిక, శ్రీకారములాంటి నోరు, కంబు కంఠము, ఆజానుబాహువు, పద్మదళాలు వంటి కనుదోయి, ఎగుభుజములు, పీన వక్షస్థలము, కనకంబు వంటి మేనిఛాయ, సరిగమలను అవలీలగా వీణపై మీటగల చేతి వ్రేళ్ళు. ఇలా ఎంత వర్ణించినను అదంతా ఆయనకు తక్కువే. వాస్తవమైన రూపాన్ని చూచి ప్రస్తుతించలేని అసమర్థుణ్ణి. వ్రాయలేని విద్యావిహీణున్ని. అయినప్పటికీ కరుణించి దర్శనమిచ్చారు.**

ఆయనలోని మహత్తును గుర్తించి నన్ను వేధిస్తున్న "ప్రశ్న" పారిపోయిందిగాని, ఆ మహిమాన్వితుని మహిమను గుర్తించలేని మందమతిని. మొదట సౌందర్యానికి దాసుడనై, తృప్తిగా తేరిపార చూచాను. తృప్తిగా చూడగల్గినందుకు నా ఎదుట సాక్షాత్కరించిన దైవం నావైపు అందంగా ఓ చిరునవ్వు నవ్వింది. ఆ చిరునవ్వు ఎంత అందంగాను, ఆనందంగాను, ఉందని ఆనందించానుగాని, అందులోని ఆంతర్యాన్ని, అంతరార్థాన్ని, మర్మార్థాన్ని అప్పుడు నేను అర్థం చేసుకోలేకపోయాను. కనుల వెంట నీరు, ఆనందం తట్టుకోలేక వస్తుంది. ఆ నీటి చారికలు అడ్డుపడుతున్నందున అనంతమైన ఆ సౌందర్యాన్ని జుఱ్ఱుకోలేకపోయాను.

ఏ మహనీయుని యందు అద్భుతములైన గుణములు ఆలవాలమై విరాజిల్లునో అటువంటి వారిని దర్శించినంత మాత్రాన సరిపోదు. ఆ దివ్యపురుషుని, లోకమాన్యుని గుణాద్భుతంబైన